18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 19 జనవరి 2025 | పేజీలు 18




## పరిశుభ్రత పాటిద్దాం..
# స్వచ్ఛ రాప్తాడుగా తీర్చిదిద్దుదాం..
### ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి మేజర్ న్యూస్: రాప్తాడు నియోజకవర్గం లో ఉన్న ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా పరిశుభ్రత కోసం తమ సమయాన్ని కొంత కేటాయించి స్వచ్ఛ రాప్తాడు గా తీర్చిదిద్దుతాం అని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ఒక వినూత్న కార్యక్రమాలను చేపడుతోందని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పేర్కొన్నారు.



అదేవిధంగా శనివారం రామగిరి లో ఎస్సీ కాలనీలో స్వచ్ఛభారత్ స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్వయంగా ఎమ్మెల్యే పరిటాల

02



## స్పందించని
# అధికార యంత్రాంగం

దుమ్ము పట్టిపోతున్న రికార్డులు

చలనం లేని అధికారులు

అస్తవ్యస్తంగా రికార్డు రూము

కథనం వచ్చినా చీమ కుట్టినట్లు కూడా వ్యవహరించని వైనం

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఉమ్మడి జిల్లాలకు ఒకటే ప్రభుత్వ ఆసుపత్రి దిక్కు. ఏళ్ల తరబడి అనేక అంశాలకు సంబంధించి ఇక్కడి రికార్డులు కేంద్రంగా ఉంటాయి. కానీ ఇక్కడ నిర్వహణ మాత్రం అత్యంత దరిద్రంగా తయారైంది. ఈ అంశానికి సంబంధించి నేటి దినపత్రిక సూర్య అధికారులను హెచ్చరిస్తూ వార్తా కథనాన్ని ప్రచురించింది. ఇక్కడి అధికారం యంత్రాంగానికి కనీసం చీమకుట్టినట్టైనా లేకోకుండా తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం రికార్డు రూముకు సరైన స్థలాన్ని కేటాయించకపోవడంతో ఇక్కడి వ్యవహారం అంతా అస్తవ్యస్తంగా మారింది. దీనికి సంబంధించి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఉన్నతాధికారులు పర్యవేక్షించిన దానిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో పరిస్థితి రోజురోజుకు పూర్తిగా దిగజారిపోయింది.

**మేము మారం**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఉన్నతాధికారుల తీరు అత్యంత దౌర్భాగ్యంగా మారింది. వరుస కథనాలు వస్తున్న కనీసం స్పందించకుండా తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఆసుపత్రిలో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఉన్నతాధికారి కనీసం సీటు కూడా వదలకుండా ఎక్కడికక్కడ కూర్చుని మొత్తం వ్యవహారాన్ని నడుపుతుండడంతో ఆసుపత్రి నిర్వహణ మొత్తం ప్రశ్నార్థకంగా

03





### ప్రతి నెలా 3వ శనివారం
# స్వచ్ఛాంధ్ర
### ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ప్రతినెలా 3వ శనివారం స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛది వస్ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ పొరాళు శిల్ప తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా ముందు గా వినాయక కూడలి వద్ద స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆర్.టి.ఓ కార్యాల యం సమీపాన అనంతపురం రోడ్డు ఆంజనేయస్వామి గుడి వద్ద నుండి స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగం గా రోడ్డు ప్రక్కన, శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వార్డు కౌన్సిలర్లు గౌని లావణ్య, శారద, మునిసిపల్ అధికారులు, డి.ఎల్.డి.ఓ అధికారులు, మెప్మా సిబ్బంది, సచి వాలయ సిబ్బంది, వార్డు ఇంచార్జులు భీమనపల్లి దివాకర్, రామాంజ నేయులు, బషీర్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పసుపు లేటి రాజు, నల్లపూల వెంకటేశులు,ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



### జిల్లాలో పారదర్శకంగా పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల
# దేహదారుఢ్య పరీక్షలు
### జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలో పారదర్శకంగా పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహధారుఢ్య పరీక్షలు కొనసాగుతోన్నాయి. స్థానిక నీలం సంజీవరెడ్డి మైదానంలో శనివారం ఉదయమే ప్రారంభమైన పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహధారుఢ్య పరీక్షలు జరిగాయి. జిల్లా ఎస్పీ పి.జగదీష్ దగ్గరుండి సిసికెమేరాల పర్యవేక్షణలో దేహదారుఢ్య పరీక్షలు పారదర్శకంగా కొనసాగేలా చర్యలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డ్ (ఎ.పి.ఎస్.ఎల్.పి. ఆర్.బి) నియమ నిబంధనలకు అనుగుణంగా... సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పకడ్బంధీగా దేహధారుఢ్య పరీక్షల నిర్వహించారు. ఎత్తు, ఛాతి కొలతలు అనంతరం 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు మరియు లాంగ్ జంప్ పరీక్షలలో పురుష అభ్యర్థులు పాల్గొన్నారు.



### పుట్టపర్తిలో
# భూ బకాసురులు
**కోట్లాది రూపాయల ప్రభుత్వ భూములు స్వాహా**

**ధారాదత్తం చేసిన రెవెన్యూ అధికారులు**

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** జానెడు జాగా ఇస్తే గూడు నిర్మించుకుంటామని దరఖాస్తులు చేసుకోవడమే కాదు ఏళ్ల తరబడిగా నిరీక్షిస్తున్నా నిరుపేదలకు సెంటు జాగా ఇవ్వని రెవిన్యూ అధికారులు కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను పెద్దలకు దారాదత్తం చేస్తున్నారు. ఇలా గత రెండేళ్లుగా కోట్లాది రూపాయల విలువైన భూములు పుట్టపర్తి మునిసిపాలిటీ పరిధిలో కొందరు రెవిన్యూ అధికారుల అండతో స్వాహా చేస్తున్న పట్టించుకునే వారు లేరు. భూములు దారాదత్తం చేస్తున్న అధికారులు అనుకున్నదే తడవుగా

మిగతా 02 ▸▸



## పచ్చదనంపై
# పగ పట్టిన విద్యుత్ శాఖ

పర్యావరణాన్ని రక్షించండి పచ్చదనాన్ని కాపాడండి అంటూ అధికారుల నుంచి ప్రజా ప్రతినిధుల వరకు ప్రపంచవ్యాప్తంగా ప్రచారం కొనసాగుతూనే ఉంది. అయితే వీటికి వ్యతిరేకంగా తాడిపత్రిలో విద్యుత్ శాఖా అధికారులు తమ కార్యాలయం ఎదుట ఉన్న పదుల సంఖ్యలో చెట్లను అడ్డంగా నరికి వేశారు.

తాడిపత్రి విద్యుత్ కేంద్రంలో చెట్లు నరికివేత

కొమ్మలు అడ్డొచ్చాయని మొదళ్లు నరికిన ఘటికులు

**తాడిపత్రి మేజర్ న్యూస్:** పచ్చదనంతో దేశ వ్యాప్తంగా గుర్తింపు కలిగిన తాడిపత్రిలోనే కొమ్మలు అడ్డచ్చాయని చెట్లమొదళ్లు నరికిన అత్యంత ఘటికులు విద్యుత్ శాఖాధికారులు కావడం విడ్డూరం గా ఉందని స్థానిక ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. చెట్లను నాటండి నాటండి అంటూ ప్రపంచ పర్యావరణ సంస్థ ఎంత

03

## ఎన్టీఆర్ వర్ధంతి.. నిరాశ్రయ వృద్ధులకు చేయూత..

### బ్రెడ్లు పండ్లు ఆలౌట్ పంపిణి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : పద్మశ్రీ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి పురస్కరించుకొని అనంత ఘంటసాల ఆరాధన సమితి ఆధ్వర్యంలో ఎస్కెయు మాజీ రిజిస్ట్రార్ ఆచార్య సుధాకర్ బాబు,సమితి గౌరవఅధ్యక్షులు పాలసముద్రం నాగరాజు, అధ్యక్షులు జి.వి. రామయ్య, ఇంజనీరు సుధాకర్, నందమూరి అభిమానులు అనంతపురం మున్సిపాలిటీ పరిధిలోని కమలానగర్ లో ఆశ్రమంలో ఉంటున్న నిరాశ్రయులైన వృద్ధులకు బ్రెడ్లు, పండ్లు, దోమల నివారణ మందులు పంపిణి చేశారు. సమాజమే దేవాలయం –ప్రజలే దేవుళ్ళు అన్న నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకొని వృద్ధులకు చేయూత అందిం చాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రజాసంక్షేమాన్ని తన ఊపిరిగా భావించిన యుగపురుషుడు ఎన్టీఆర్ సేవాతత్పరత చరిత్ర పుటల్లో చిరస్మరనీయంగా నిలిచిపోతుందని, ఆయన ఆశయాలను ప్రతి పౌరుడు ఆదర్శంగా ఆచరణ లోకి తీసుకురావాలని ఆచార్య సుధాకర్ బాబు, సమితి సభ్యులు తెలిపారు. కళాకారులకు, ఘంటసాల మాస్టారుకు ఎన్టీఆర్ తో ఉన్న అనుబంధం గురించి సమితి సభ్యులు వివరించారు. కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకుడు బాషా తదితతులు పాల్గొన్నారు.

## తూకాలలో మోసాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవు - లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ శంకర్



కనేకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో శనివారం లీగల్ మెట్రోలజీ ఇన్స్పెక్టర్ శంకర్ ఒక బేకరీ ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆ బేకరీలోని కేకులను ఒకటే మాట కాటా నందు తూకం చూడగా 2 కేజీలకు గాను 519 గ్రాములు తక్కువగా ఉండటాన్ని గమనించి ఆ బేకరీకి రూ.15వేలు భారీ జరిమానా విధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుకాణ యజమానుదారులు వినియో గదారులకు ట్రూకాలలో మోసాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కాబట్టి దుకాణా యజమానులు వినియోగదారులకు సరైన తూకాలకు వస్తువులను ఇవ్వాలని సందర్భంగా హెచ్చరించారు.

## డంపింగ్ యార్డ్ తరలింపునకు

# స్థలం కేటాయించండి

### జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మకు ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి

### నియోజకవర్గంలో పలు సమస్యలను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే

### సానుకూలంగా స్పందించిన జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం డంపింగ్ యార్డ్ తరలింపుకు నగర సమీపంలో అనువైన స్థలం కేటాయించాలని... జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మను అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోరారు. కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో శనివారం సాయంత్రం ఎమ్మెల్యే దగ్గుపాటి ఆయన్ని కలిశారు. ముందుగా నియోజకవర్గంలోని పలు సమస్యల గురించి జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా ఇరువురు చర్చించుకున్నారు. ఇదే సందర్భంలో అనంతపురం డంపింగ్ యార్డ్ సమస్య గురించి జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. డంపింగ్ యార్డ్ లో రోజురోజుకు చెత్త పెరిగిపోతుండటం వలన... చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అన్ని రకాలుగా ఇబ్బందిగా ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యకు సరైన పరిష్కారం ఇక్కడి నుంచి దానిని తరలించడమేనని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. అయితే ఇందుకు అనువైన స్థలం లేకపోవడం సమస్యగా ఉందని.. అనంతపురం నగర సమీపంలో డంపింగ్ యార్డ్ కోసం స్థలం కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే చెప్పిన అంశాల మీద జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. మొత్తం అన్ని అంశాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు.

# పుట్టపర్తిలో భూ బకాసురులు

▸▸ మొదటి పేజీ తరువాయి

రికార్డుల్లో కూడా ఎటువంటి సమస్య లేకుండా వారికి అప్పనంగా కట్టబెట్టేస్తు న్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన వారే ఇలా చేస్తుండడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పుట్టపర్తిలో నచ్చిన వారి పేరిట ఎంతటి భూమినైనా, ఎలాంటి భూమినైనా దారాదత్తం చేయడానికి రెవిన్యూ అధికారులు ఏమాత్రం వెనుకాడడం లేదు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో కోట్లు విలువ చేసే భూమిని ఓ ప్రైవేట్ విద్యాసంస్థ అధినేత పేరిట 1బి చేయించారు. అది ఇరిగేషన్ కి చెందిన స్థలం అయినా కానీ ఇందులో రెవిన్యూ అధికారులు కుమ్మక్కై ఆయన పేరిట చేయించడానికి సిద్ధమైపోయారు. ఇప్పటికే ఆ సంస్థ యజమాని పేరిట 1బి సైతం ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు ఆ అధినేతతో అంటకాగుతూ ఆ ప్రైవేట్ విద్యాసంస్థకు భూమి కట్టబెట్టేందుకు ఇలా చేశారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పేదలు అడిగితే సెంటు స్థలం కూడ లేదు అని చెప్పే రెవిన్యూ అధికారులు, ఇప్పుడు ఆ యజమాని పేరిట దాదాపు 2.45 ఎకరాలు 1బి చేయడానికి ఎక్కడ నుంచి వచ్చింది అంటూ ప్రజాసంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా ఎనుములపల్లిలోని శిల్పారామం నుంచి ఆంజనేయస్వామి దేవాలయం వరకు 64 సెంట్లు ఉండవలసిన ఇరిగేషన్ భూమి కూడా కొందరు పెద్దల చేతుల్లోకి వెళ్లిపోయింది. ఇప్పుడు ఒక సెంటు కూడా కనిపించడం లేదు. ఇరిగేషన్ భూములు పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో ఎక్కడికక్కడ ఆక్రమణకు గురి అవుతున్నా, అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ అధికారులు భూ బకాసురులను వదిలి ప్రభుత్వ ఇరిగేషన్ భూముల్లో చిన్నచిన్న బంకులు ఏర్పాటు చేసుకుని పొట్ట నింపుకుంటున్న పేదలను మాత్రం అక్కడ నుంచి ఖాళీ చేయించేందుకు సిద్ధమయ్యారు. వారిని ముప్పు తిప్పలు పెడుతున్నారు. పుట్టపర్తి జిల్లా కేంద్రమైన తర్వాత ఈ భూ బకాసురుల దోపిడి ఎక్కువైపో యిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనిపై కలెక్టర్ బుస్పందించి అన్యాక్రాంతమ వుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## పరిశుభ్రత పాటిద్దాం.. స్వచ్ఛ రాప్తాడుగా తీర్చిదిద్దుదాం...

▸▸ మొదటి పేజీ తరువాయి

సునీతమ్మ చీపురుతో అధికారులతో కలసి రోడ్లను శుభ్రం చేశారు. శనివారం అందరి చేత స్వచ్ఛ సంకల్ప ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డీవో చంద్రమౌళి, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు ,ఏవో ప్రసాద్, పంచాయతీ సెక్రటరీ ఇబ్రహీం, యు ఓ ఆర్ డి కమల బాయి, సీనియర్ అసిస్టెంట్ సుభహాన్, సచివాలయ సిబ్బంది కిరణ్, భరత్, యజ్ఞ, గాయత్రి, పవిత్ర, వందన తదితరులతో పాటు టిడిపి నాయకులు కూడా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను రథోత్సవానికి ఆహ్వానించిన ప్రజలు



కుందుర్పి, మేజర్ న్యూస్ : ఫిబ్రవరిలో జరిగే బొబ్బల్లకుంట ఆంజనేయ స్వామి రథోత్సవానికి కళ్యాణదుర్గం శాసనసభ్యులు అలిమినేని సురేందర్ బాబును ఆ గ్రామపెద్దలు శనివారం ఆహ్వానించారు. మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామంలో జరగబోయే బొబ్బుల కుంట ఆంజనేయస్వామి రథోత్సవానికి నూతనవ్రతం అన్ని అంగులతో సిద్ధమైన విషయం తెలిసింది. రథోత్సవానికి ముఖ్య అతిథులుగా తమరు హాజరు కావాలని కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబును ఆగ్రామ సర్పంచ్ మరియు గ్రామపెద్దలు ఆహ్వానించారు. గ్రామసర్పంచ్ హసీనాబి అతావుల, గ్రామ పెద్దలు కర్తనపర్తి రామాంజనేయులు, జయచంద్ర వడ్డేరామాంజనేయులు, మధు, చలపతి, శివ లింగమూర్తి తదితరులతో కూడిన గ్రామపెద్దల బృందం ఎమ్మెల్యే అలిమినేని సురేంద్రబాబును కళ్యాణదుర్గంలో ఆయన స్వగృహంలో కలిసి నూతన రథం తయారీ, రథాన్ని ఆపిలేపల్లికి తీసుకురావలసిన విధివిధానాలపై ఎమ్మెల్యేతో చర్చించి ఆయన సలహాలు, సహాయ సహకారాలు, తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామప్రజలు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరంలో పాల్గొన్న మురడి ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు, నటసార్వభౌమ ఎన్టీ రామారావు వర్ధంతి సందర్భంగా ఆయనకు నియోజవర్గ వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్లు నివాళు లర్పించారు. రాయదుర్గం పట్టణంలో ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణ మండపంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. తెదేపా నాయకుడు , మురడి ఎంపీటీసీ సభ్యుడు తలారు గంగాధర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు . ఈ కార్యక్రమంలో తెదేపా నాయకుడు, డీలర్ చన్న వీర, తమ్మేపల్లి జయరాం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం.



మడకశిర, మేజర్ న్యూస్ :స్థానిక పట్టణంలోని అర్బన్ రైతు సేవ కేంద్రం లో శనివారం రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు గ్రామస్థాయి అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ శాఖల ద్వారా అమలుపరచబడిన పథకాలు మరియు రైతులకు లబ్ధి చేకూరిన విషయములపై సమాచారాన్ని కోరే విధానము మరియు చట్టం తెలియజేసిన కాలపరిమితి లో సదరు దరఖాస్తుదారుణకు సంబంధిత సమాచారం తెలియజేయడమనే విషయాలపై ఆయన సిబ్బందికి వివరించారు. అదే విధంగా జిల్లా స్థాయిఅధికారి, మొద టి ఆపిలేట్ మరియు రెండవ అధికారి విధుల గురించి ఆయన సిబ్బందికి వివరించారు . ఈ కార్యక్రమం లో సహాయ వ్యవసాయ సంచాలకులు సన్న వల్ల, అబ్దుల్ అలీ,వ్యవసాయ అధికారి తిమ్మప్ప, రైతుసేవా కేంద్రం సిబ్బంది, గ్రామ స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అరవకూరులో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం



కూడేరు, మేజర్ న్యూస్ : స్థానిక మండల పరిధిలోని అరవకూరు గ్రామపంచా యతీ కార్యాలయం నందు గ్రామ సర్పంచ్ మందా రామాంజనేయులు అధ్యక్షతన, పంచాయతీ కార్యదర్శి హరినాథ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరవకూరు టిడిపి నాయుకులు మాట్లాడుతూ మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉండాలంటే ప్రతి ఒక్కరికి స్వీయ శుభ్రత చాలా అవసరము అని తెలిపారు. ఈ విధంగా పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రతి శనివారం నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. గ్రామ ప్రజలతో నాయకులు, అధికారులు కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అరవకూరు గ్రామం టీడీపి గ్రామ అధ్యక్షులు బంది శ్రీరాములు, కూడేరు మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కురుగుంట ప్రసాద్, మండల టీడీపీ నాయకులు పుట్టానరేష్, ఫిల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, గ్రామ ప్రజలు చిన్న ఓబన్న, ఈశ్వరయ్య, సంగమేష్, నారాయణ, శేఖర్, ఓబులేసు, నారాయణప్ప, సినప్ప ఆశావర్కర్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్



గుత్తి, మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాల అశాజ్యోతి పెదల పెన్నిధి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాప కులు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ అన్నారు. నందమూరి తారక రామారావు 29వర్ధంతిలో బాగంగా మండల కేంద్రంలోని కర్నూలు రోడ్డు నందు ఎన్టీఆర్ విగ్రహం వద్ద శనివారం వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు అయన సోదరుడు గుమ్మనూరు నారాయణ, పట్టణ అద్యుక్షుడు యంకే చౌదరి, మండల కన్వీనర్ బర్ధివలి, యంపిటిసి జింకల నారాయణ స్వామి, ఆసుపత్రి అబివృద్ధి కమిటీ మెంబర్లు చికెన్ శీనా, రమేష్ లు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ప్రజల కోసం తేలుగుదేశం పార్టీ స్థాపించి 9నెలల వ్యవధిలోనే ఆధికారం దక్కించుకున్న మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళని నమ్మి పేదలకు కూడు గూడు అనే నినాదంతో ఎన్టీఆర్ ముందుకు సాగాడన్నారు. ఆర్థికంగా రాజకీయంగా బీసీల ఎదుగుదలకు ప్రోత్సహించిన ఏకైక వ్యక్తి నందమూరి తారకరామారావు అన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చేప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. ప్రతిఒక్కరు ఎన్టీఆర్ అశయ సాధనకు కృషి చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రతాప్ వేణుగోపాల్, పల్లా సాంబశివయాధవ్, రాజా, తిమ్మప్పతో పాటు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ అర్హత పరీక్షకు 5492 మంది హాజరు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం, పుట్టపర్తి జిల్లా లలో నిర్వహించిన జవహర్ నవోదయ ఆరవ తరగతి అర్హత పరీక్షకు 7987 విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 5492 విద్యార్థులు హాజరయ్యారు. 2495 విద్యార్థులు గైహాజరయ్యారు. అనంతపురం శారద బాలికల మున్సిపల్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని అసిస్టెంట్ కమిషనర్ గోవింద నాయక్, ప్రసాద్ బాబు జిల్లా విద్యాశాఖ అధికారి తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలలో ఎటువంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా సజావుగా జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు తెలియజేశారు.

## పచ్చదనంపై పగ పట్టిన విద్యుత్ శాఖ

▸▸ మొదటి పేజీ తరువాయి

మొత్తుకున్నా ఇటువంటి విద్యాధిక మూర్ఖులు ఉన్నంత వరకు మానవాళి మనుగడ ప్రశ్నార్ధకంగా మారనుందని పర్యావరణ ప్రేమికులు సైతం మండి పడుతున్నారు. దపూర్తి వివరాల్లో కెలితే తాడిపత్రి నడిబొడ్డున వున్న విద్యుత్ శాఖ కార్యాలయం పచ్చని చెట్లతో ఆహ్లాద వాతావరణం కలిగి ఉంటుంది. కార్యాలయానికి వచ్చే వినియోగదారులు సైతం ఆ చెట్ల కిందే సేద తీరుతారు. అయితే అధికారులకు నచ్చలేదో ఏమో వాటిని అడ్డంగా నరికించారన్న ఆరోపణలు వినపడుతున్నాయి. దాదాపు 10 అడుగుల దూరంలో ఉన్న చెట్లు వాటి కొమ్మలు విస్తరించడం వల్ల స్లాబ్ పై చెత్త చెదారంతో నిండి పోయివుండొచ్చు. అంతమాత్రానికి కొమ్మలు నరికేస్తే సరిపోతుంది, మొదళ్లు నరికి ఏంసాధించాలనుకుంటున్నారో అర్ధం కావడం లేదు. డిల్లీ లాంటి ప్రధాన నగరాలు కాలుష్య కోరల్లో చిక్కు కోవడానికి ప్రధాన కారణం చెట్లు లేక పోవడమే అని అధికారులకు తెలియనిది కాదు. స్వచ్ఛమైన గాలి లేక ప్రాణ వాయువును కొనే పరిస్థితి దాపురించినా, చెట్లు నరికే సంస్కృతి తగ్గడం లేదు. చెట్లను నరికే వారిపై కఠిన చర్యలు తీసుకోక పోతే తాడిపత్రి లో ఏ ప్రభుత్వ కార్యాలయంలో చెట్లు ఉంచడానికి వెనకాడని పరిస్థితి దాపురిస్తుందేమో..! మునిసిపల్ ఛైర్మెన్ జేసీ ప్రభాకర్ రెడ్డి చెట్ల విషయంలో ఎంత వ్యవహరించిన ఇటువంటి అధికారులు ఉన్నంత వరకు చెట్లకు, మానవ మనుగడకు ప్రమాదమే.. **వివరణ :** తాడిపత్రి పట్టణంలోని విద్యుత్ కేంద్రంలో చెట్లను అడ్డంగా నరుకుతున్నారని సంబంధితా అధికారులకు సంప్రదించగా జిల్లాలో ఉండే సివిల్ వింగ్ వారి ఆదేశాల మేరకు చెట్లను తొలగిస్తున్నామన్నారు. చెట్లకు భూమిలో ఉండే వేర్లు భవనాలు కులుస్తున్నాయని, అలాగే వాటి ఆకులు స్లాబ్ మీద పడి వర్షాకాలంలో నీరు నిలిచి భవనాల దెబ్బతింటున్నాయని అందువల్లనే వాటిని తొలగిస్తున్నారని ఆయన సమాధానం తెలిపారు. ఆయన చెప్పే సమాదానాలకు వాస్తవ సంఘటనకు సంబంధంలేని విధంగా ఉంది.

## అప్పుల బాధతో యువకుడు మృతి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగవరం గ్రామానికి చెందిన యువకుడు షేక్ లాలుసాబ్ (32) అప్పుల బాధ భరించలేక క్రిమిసంహారక మందు తాగి మృతి చెంద సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. మృతుడి భార్య షేక్ బీబీ ఫిర్యాదు మేరకు వివరాలు మృతుడు చెడు వ్యసనాలకు అలవాటు పడి మూడు లక్షలకు పైగా అప్పులు చేశారు. ఫైనాన్స్‌లో ఆటో తీసుకొని కంతులు ప్రకారం బండి నడుపుకుంటూ ఉంటేకంతులు చెల్లించకపోవడంతో ఫైనాన్స్ వారు ఆటోను స్వాధీనం చేసుకున్నారు. అప్పులు బాధ అధికంగా కావడంతో క్షణిక ఆవేశంతో 16వ తేదీ క్రిమిసంహారక మందు తాగి ఆపస్మరక స్థితిలో వుండగా చికిత్స నిమిత్తం తరలించగా మెరుగైన చికిత్స కోసం అనంతపురం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతిచెందారని తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు నమో చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రామదాసు తెలిపారు.

## అంగన్వాడీ సెంటర్‌లో స్వచ్ఛత దినోత్సవం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని స్కావెంజర్స్ కాలనీ అంగన్వాడి సెంటర్ లో స్వచ్ఛత దినోత్సవం నిర్వహించడం జరిగింది. అంగన్వాడి సెంటర్‌లో పిల్లల తల్లుల ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్ పరిశుభ్రత పాటించుకొని స్వచ్ఛత దినోత్సవం ప్రతిజ్ఞ చేయించుకుని మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రత పాటించాలి అని తెలిపారు. వీధులు శుభ్రం చేయడం, రోడ్డుపక్కల పిచ్చి మొక్కలు తొలగించడం తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించడం అదేవిధంగా చెత్తాచెదారంపై ప్రజలకు తెలియజేపి చెత్తను చెత్త బండిలోకి అందించే విధంగా ప్రజలకి తెలియచెప్పాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ప్రజారోగ్యాన్ని కాపాడమే పరమావిధిగా అందరు కలిసి ముందుకు నడవాలని వారు పేర్కొన్నారు.

## సోమవారం నుండి భూములు రీసర్వే ప్రారంభం

### - ఇన్చార్జి తహశీల్దార్ మహబూబ్ బాషా, రీ సర్వే డిటి ప్రసాద్



**కూడేరు, మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిధిలోని జయపురం గ్రామం నందు సోమవారం నుండి భూములు రిసర్వే మొదలు అవుతున్న సందర్భంగా శనివారం గ్రామసభా నిర్వహించడం జరిగినది. 4టీమ్స్ ప్రతీ రోజూ 20ఎకరాల చొప్పున రైతులు సమక్షంలో భూముల వారి భూములు రీ సర్వే చేస్తారని కావున రైతులు అందరు హాజరై, వారి భూములు హద్దులను చూపివ్వాలని రైతులకు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి తహశీల్దార్ మహబూబ్ బాషా, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్, గ్రామ పరిపాలన అధికారులు, మండల సర్వేలు సచివాలయ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల ఎన్నికలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామంలో శ్రీ ఆంజనేయ ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘము, ఎలక్షన్ అధికారి కళ్యాణదుర్గం మండల పశువైద్యులు డాక్టర్ పి. మంజునాథ్ ఆధ్వర్యంలో శనివారం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల ఏకగ్రీవంగా సొసైటీ ప్రెసిడెంట్ గా రమేష్, వైస్ ప్రెసిడెంట్ గా లక్ష్మన్న ఎన్నికయ్యారు. ఐదుగురు బోర్డు మెంబర్లను ఎన్నుకోవడం జరిగింది అని ఎలక్షన్ అధికారి డాక్టర్ మంజునాథ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ రమేష్, పశువైద్యాధికారి బెలుగుప్ప మండలం డాక్టర్ సూర్య నారాయణ రెడ్డి, పశువైద్యధికారి రాయదుర్గం హాజరయ్యారు.

## కూడేరులో కుష్ఠు-వ్యాధిపై ఇంటింటా సర్వే కార్యక్రమం



**కూడేరు, మేజర్ న్యూస్ :** స్థానిక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కుష్టి వ్యాధి పై ఇంటింటా సర్వే కార్యక్రమం చేపడుతున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. జనవరి 20వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పర్శలేని మచ్చలు, రాగి రంగు మచ్చా, కుష్ఠు వ్యాధి కావచ్చు, ఏ లక్షణాలు వున్నా నిర్లక్ష్యం చేయకుండా సమీపంలో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ నిలేదా వైద్య సిబ్బందితో వైద్య సలహా తీసుకోవాలనికుష్ఠు వ్యాదికి కారణం మైకో బాక్టీరియం లేప్రే అను సూక్ష్మ క్రిమి వల్ల రావచ్చునని, కుష్ఠు వ్యాధి బహుళ ఔషాదం ద్వారా యండిటి నయం చేయవచ్చునని, ఈ లక్షణాలు ఏవైనా ఉంటే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని పరీక్షలు మరియు చికత్స అన్నీ ప్రభుత్వ ఆసుపత్రులలో పూర్తి ఉచితముగా అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేంద్ర రెడ్డి, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ టీ హెచ్ తిప్పేస్వామి, హెల్త్ సూపర్వైజర్, రవీంద్ర, వైద్య సిబ్బంది పాల్గొని ర్యాలీ నిర్వహించడం జరిగింది.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత : ఎంపీడీఓ తేజోత్స్న



**పామిడి, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రత అందరి భాధ్యత అని ఎంపీడీఓ తేజోత్స్న పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యాలయ అధికా రులు, సిబ్బంది, నాయకులు, ప్రజలు కార్యాలయం నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకూ ర్యాలీ చేపట్టారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి చీపుర్లతో చెత్తను ఊడ్చారు. ఈ కార్యక్రమంలో ఈఓ గోపాల్, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌ దరి, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌసీపీరా, మాజీ కౌన్సిలర్ చెన్నవరం మహ బూబ్బాషా, ఎంపీటీసీ మాజీ సభ్యులు జింకల సంజీవకుమార్, ముస్లిం మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, టీడీపీ మాజీ పట్టణాధ్యక్షుడు బొమ్మా మోహనకృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డే శివకుమార్, నాయకులు శ్రీరాములు,సుంకప్ప, శివ, షేక్షావలి, హుసేనీ పీరా, గంపమల్లయ్య, బాబా తదితరులు పాల్గొ న్నారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన పోస్టర్ల ఆవిష్కరణ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** జిల్లా కలెక్టర్ ,మెజిస్ట్రేట్ ఆదేశానుసారము ఈరోజు ఎల్సిడిసి కార్యక్రమం పై ఎన్జీవో లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం అయినది ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య శాఖ అధికారిని డాక్టర్ ఈ బి. దేవి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం అయినది. ఇందులో అనంతపురం జిల్లాలో కుష్టి వ్యాధి పై పనిచేస్తున్న వివిధ స్వచ్ఛంద సంస్థలు పాల్గొని తమ వంతు కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ అనే స్వచ్ఛంద సంస్థ చైర్మన్ జయంతి, శ్రీవల్లి కుష్టి వ్యాధి పై తాము చేస్తున్నటువంటి కార్యక్రమాలను తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో డాక్టర్.అనుపమా జేమ్స్ జిల్లా కుష్టు మరియు టీబి అధికారి జిల్లాలో స్వచ్ఛంద సంస్థలు చేయవలసిన పనులు గురించి ఈనెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు జరుగు ఎల్సిడిసి కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల యొక్క పాత్రను వారు చేయవలసిన విధులను తెలియజేయ డమైనది. ఈ కార్యక్రమంలో కుష్టు శాఖకు సంబంధించిన సిబ్బంది డిస్ట్రిక్ న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గంగాధర్ రెడ్డి, డెమో త్యాగరాజు, పారామెడికల్ అధికారి నాగన్న, హెచ్ఈఓ సత్యనారాయణ, డీపియంఓ రామదాసు పాల్గొన్నారు.

## స్పందించని అధికార యంత్రాంగం

▸▸ మొదటి పేజీ తరువాయి

మారింది. ఎటు చూసినా నిర్లక్ష్యం నిలువుటద్దంగా మారింది. రికార్డు రూములో ఉన్న అనేక విలువైన దస్తావేజులు చిత్తుకాగితల్ల పడి ఉన్నాయి. కనీసం వారికి సరైన స్థలం లేకపోవడంతో ఎక్కడికక్కడ చెత్తాచెదారంతో నిండిపోయింది. ఈ అంశానికి సంబంధించి ఉన్నతాధికారులు కనీస చర్యలు పాటించకపోవడంతో రోజురోజుకు పరిస్థితి దయనీయంగా మారింది. ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు ఇతర జిల్లాలకు చెందిన వారి వివరాలు జనన మరణ దాడి జరిగిన వంటి అనేక రికార్డుల వ్యవహారం రికార్డు రూములోనే దాగి ఉంటుంది. కానీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతోంది.

### ఎందుకింత నిర్లక్ష్యం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారింది. ఎవరికివారు తమ విధుల వ్యవహారంలో తీపుర నిర్లక్ష్యం చేస్తున్నారు. రికార్డు రూముకు ఎలాంటి స్థలం కేటాయించకుండా అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న నేపథ్యంలో దాని ఫలితం పేద రోగులు పడే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు తమ నిర్లక్ష్యపు ధోరణిని మార్చుకొని చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## బెలుగుప్ప మండలంలో "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్రమం

### ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలి - అధికారులు నాయకులు



**బెలుగుప్ప,మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్‌లో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహణలో భాగంగా శనివారం ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని ఎంపీపీ పెద్దన్న ఆధ్వర్యంలో ఎంపీడీవో లక్ష్మినారాయణ, సర్పంచ్ సాలిబాయి టిడిపి నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉద్యోగులు, సర్పంచ్, టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది చేత స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞను చేయించారు. మంచి ఆలోచనలు, ఆరోగ్యవం తమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటిదగ్గర, పనిచేసే చోట శుభ్రతలతో మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రగా, స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దుకుందా మంటూ అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అధికారులు, నాయకులుమాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ లో భాగంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సచివాలయం నందు శుభ్రం చేస్తున్నామన్నారు. కార్యాలయంలోని ఫైల్స్ ని, కార్యాలయం ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్‌లో భాగంగా కొత్త సంవత్సరం - పరిశుభ్రత ప్రారంభం అనే థీమ్‌తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన తాడిపత్రి ఏఎస్పి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** తాడిపత్రి ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించి జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ని మర్యాద పూర్వకంగా రోహిత్ కుమార్ చౌదరి కలిశారు. 2022 బ్యాచ్ నకు చెందిన ఈయన రాష్ట్ర గ్రేహౌండ్స్ విభాగంలో అసాల్ట్ కమాండర్ గా పని చేశారు. ఇటీవల ఐదుగురు ఐ.పి.ఎస్ అధికారులను ప్రభుత్వం చేసిన బదిలీలలో భాగంగా రోహిత్ కుమార్ చౌదరి బదిలీపై విచ్చేసి తాడిపత్రి ఏఎస్పీగా ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం... జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా ఎస్పీ పి.జగదీష్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## “స్వచ్ఛ ఆంధ్ర “ను ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలి

డియంహెచ్ఓ డా.ఈ.బి.దేవి.



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాలు మేరకు ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా ఈ బి దేవి జిల్లా కార్యాలయం లో సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేసి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరించి ఈ కార్యక్రమం విజయ వంతం కోసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ముఖ్యంగా మన చుట్టూ వున్న పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి రోజు కొంత సమయం కేటా ఇస్తామని మా తోటివారికి స్వచ్ఛ ఆంధ్ర ప్రాముఖ్యతను వివరించి వారికీ అవగాహన కల్పిస్తానని, మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గ మారడానికి నావంతు కృషి చేస్తానని ప్రమాణం చేయడం జరిగింది. అనంతరం ఆవరణంలో ని ప్రాంతాన్ని అంతటిని సిబ్బందితో కలిసి డియంహెచ్ ఓ డా.ఈ బి.దేవి శుభ్రపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా.యుగంధర్, డా అనుపమ జేమ్స్, డా రవి శంకర్,జిల్లా మలేరియా అధికారి ఓబులు, డా గంగాధర్ రెడ్డి ,కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, డెమో త్యాగరాజు, పియంఓ నాగన్న, హెచ్ ఈ ఓ సత్యనారాయణ, మినిస్టీరియల్ సిబ్బంది శ్రీనివాసులు, పవన్. సురేష్ కుమార్ మొదలగు వారు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో స్వర్ణ ఆంధ్రబి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని సంస్థ కార్యదర్శి రమ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గ్రంథాలయ ఉద్యోగులు, సిబ్బందితో కలిసి చీపుర్లు పట్టుకొని కార్యాలయ ఆవరణమును శుభ్రం చేశారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రభుత్వ ఆశయ లక్ష సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అసిస్టెంట్ లైబ్రరీ యన్ సి ఇంతియాజ్ అహ్మద్ , ఉద్యోగులు రామాంజి నమ్మ, కిరణ్, కావేరి ,హేమమాలిని ,ఇందిరా ,నాగభూషణ, బాలచంద్ర, మల్లికార్జున ,శ్రీ విజయ పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**పామిడి, మేజర్ న్యూస్ :** పట్టణం లోని పెన్నానది నుంచి ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను మైన్స్ అండ్ జియాలజీ డీడీ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్రీధర మూర్తి, ఎస్ఐ రవిప్ర సాద్ శనివారం పట్టుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలిస్తుండడంతో రెండు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్కు తరలించారు. పట్టుబడిన ట్రాక్టర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని గనులు భూగర్భ శాఖ డీడీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆన్ఐ విజయ్, వీఆర్వో నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## కల్యంలో చౌక ధాన్యపు
# బియ్యం దందా

**గ్రామంలో చౌక ధాన్యపు బియ్యాన్ని కొనుగోలు చేసి కర్ణాటకకు తరలింపు**

**పేద ప్రజల దగ్గర కొనుగోలు చేసుకుని కర్ణాటక తరలిస్తున్న వ్యాపారస్తుడు శెట్టి ఈరన్న**



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు చౌక ధాన్యపు బియ్యాన్ని ప్రతి నెల ఇవ్వడం ఆనవాయితీ గా వస్తుంది. ఈ నేపథ్యంలో పేద ప్రజల దగ్గర నుంచి చౌక ధాన్యపు బియ్యాన్ని కొనుగోలు చేసి కొందరు వ్యాపారస్తులు కర్ణాటక కు తరలించి గుట్టు చప్పుడు కాకుండా లక్షల్లో వసూలు చేసుకుంటున్నారు . స్థానికుల వివరాల ప్రకారం అనంతపురం జిల్లా హీరేహాళ్ మండలంలోని కల్యం గ్రామంలో పలువురు వ్యాపారస్తులు చౌక ధాన్యపు బియ్యాన్ని ( పిడిఎస్ రైస్ ) ప్రజల దగ్గర నుంచి రూ. 20 నుంచి రూ. 30 వరకు ప్రజల దగ్గర్నుంచి మండలంలోని వివిధ గ్రామాల నుంచి పిడిఎస్ రైస్ బియ్యాన్ని సేకరించి దళారులు, వ్యాపారస్తులకు కిలో బియ్యాన్ని రూ. 40 రూపాయల నుంచి 50 వరకు రూపాయల వరకు కర్ణాటకలో ని రప్పం, కొత్తూరు, రాంపురం, చలికేరి , తదితర ప్రాంతాలకు అమ్ముతూ లక్షల్లో ఆదాయం ఆర్జిస్తున్నారు. కల్యం గ్రామంలోనే సాయి కృష్ణ జనరల్ స్టోర్ నిర్వాహకుడు అయినటువంటి ఈరన్న శెట్టి, గత సంవత్సరం నుంచి గుట్టు చప్పుడు కాకుండా పిడిఎస్ రైస్ దందా కొనసాగిస్తున్నాడు. ఈ వ్యాపారం ముసుగులో ఆయన దందా అంతా కాదంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. చౌక బియ్యం దందా ఆయనకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.ఇలా వ్యాపార ముసుగులో పేద ప్రజల దగ్గర అక్రమ బియ్యాన్ని నిలువ చేసుకుని రాత్రికి రాత్రే దందా నడిపిస్తున్నరాని ఈరన్న శెట్టి పై గ్రామంలో ఆరోపణలు వెళ్ళు వెతుతున్నాయి. నిత్యవసర సరుకులు ధరలు కూడా అధిక రేట్లతో పాటు అమాయకులైన ప్రజల నడ్డి విరుస్తున్న సాయి కృష్ణ జనరల్ స్టోర్ పై చర్యలు తీసుకోవాలంటూ గ్రామంలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా . ఈరన్న చేసే దందాపై కల్యం గ్రామంలోనే కాకుండా మండలంలో చర్చనీంశమైంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఆయన చేస్తున్న వ్యాపారంలో తూకాల మోసాలు గాని, పిడిఎస్ రైస్ దందా గానీ అటు వైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పిడిఎస్ దందాను ఆపాలంటూ గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## స్వచ్ఛ అనంతపూర్ జిల్లాగా
# తీర్చిదిద్దుదాం

**స్వచ్ఛ్ ఆంధ్ర - స్వచ్ఛ దివస్‌లో భాగంగా ఉరవకొండ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్**




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ్ ఆంధ్ర – స్వచ్ఛ దివస్‌లో భాగంగా ఉరవకొండ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి, ఐఏఎస్ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారాన్ని స్వచ్ఛ్ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ గా పాటించడంలో భాగంగా మూడవ శనివారం ఉరవకొండ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారాన్ని స్వచ్ఛ్ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ గా పాటించాలని ఆదేశించడంతో ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరి బాధ్యతగా ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేసి ఈరోజు జిల్లాలో ప్రతి గ్రామంలో, ప్రతి వార్డు నందు కూడా స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని నియోజకవర్గ స్థాయిలో ప్రజాప్రతినిధులు తో కలిసి మనవహారం గా ఏర్పడి ప్రతిజ్ఞ చేయడం జరిగిందని ఇది చాలా మంచి కార్యక్రమం అని ఈ కార్యక్రమానికి ఏప్రిల్ నాటికి ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి పొడి చెత్త తడి చెత్తను సేకరించి చెత్త నుండి సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్లను ప్రారంభించబోతున్నామని ప్రతి ఒక్కరూ దీనిలో భాగస్వాములు కావాలని అలాగే జిల్లాలోని ఉద్యానవన పంటల సాగు చేసేటప్పుడు ప్యాకింగ్ ప్లాస్టిక్ పేపర్లను డంప్ చేయడం జరుగుతుందని, అలాగే ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థల నందు పనిచేసే చోట ఇంటిగ్రేటెడ్ హౌస్ హెల్ద్ టాయిలెట్స్ ఇంటిగ్రేటెడ్ సేనిట్రీ కాంప్లెక్స్ ఉండే లా చూడాలని స్వచ్ఛ అనంతపూర్ జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఉరవకొండ తహశీల్దార్ కార్యాలయము ఎంపీడీవో కార్యాలయం ఆవరణం నందు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద ఒక్కొక్కదానికి రూ.72,629 వేల రూపాయల చొప్పున రూఫ్ రెయిన్ వాటర్ హెరోస్టింగ్ ట్యాంకును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉరవకొండ ఎంపీడీవో కార్యాలయం జిల్లా కలెక్టర్ మొక్కను నాటారు. మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి, పచ్చని చెట్టు ప్రగతికి మెట్లు అని ప్రజలు, ఉద్యోగులు, పారిశుద్ధ కార్మికులు నినాదాలు చేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలోని వీఆర్వో ల గదిని పరిశీలించి కార్యాలయం శుభ్రంగా ఉంచుకోవాలని తహశీల్దార్ నుఆదేశించారు. అనంతరం ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ఉరవకొండ ఆవరణంలో ఉపాధి హామీ పథకం కింద రూఫ్ రెయిన్ వాటర్ హెరోస్టింగ్ ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఉరవకొండ టవర్ క్లాక్ సర్కిల్ నందు మానవహారం గా ఏర్పడి ప్రజా ప్రతినిధులు, పారిశుద్ధ్య కార్మికులు, వైద్య సిబ్బంది, తదితరుల తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఉరవకొండ చెత్త నుండి ఎరువులు తయారు చేసే కేంద్రాన్ని పరిశీలించి నాడప్ కంపోస్ట్ పీట్స్ ఏర్పాటు చేయుటకు ఉపాధి హామీ పథకం కింద ప్రణాళికలను తయారు చేయాలని, కరెంటు, నీటి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. చెత్త ద్వారా ఎరువును తయారుచేసి దానిని మరలా వినియోగించుకొని ముందుకు సాగాలని అన్నారు. అనంతరం సివివి నగర్ పరిశుద్ధ పనులను పరిశీలించి ఇంకా మెరుగ్గా చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల పై సలహాలు సూచనలు సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గుంతకల్ ఆర్డీవో, జిల్లా పరిషత్ సీఈఓ, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిపిఓ నాగరాజు, ఎమ్మార్వో మహబూబ్ బాషా, ఎంపీడీవో రవి ప్రసాద్, ఐసిడిఎస్ శ్రీదేవి, ఈఓఆర్డి సతీష్ కుమార్, ఉరవకొండ ఈవో గౌస్ సాహెబ్, ఏపీవో విమల, సర్పంచ్ లలిత, పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి గుర్తింపు సర్వే పక్కాగా చేపట్టాలి

**- వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కుష్టు వ్యాధి మనం చేసుకున్న పాపం వలన కానీ, ఎలాంటి శాపం ఫలితంగా నో రాదని, వ్యాధి మైకో బ్యాక్టీరిం లెప్రే అనే బ్యాక్టీరియా వలన వస్తుందని ఆరోగ్య విద్యా బోధకులు ఎస్. ఎండి షఫీ తెలిపారు. శనివారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య సిబ్బందికి కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.2025 జనవరి 20 నుంచి కుష్టు వ్యాధి గుర్తింపు సర్వే పకడ్బందీగా చేపట్టాలని వైద్యాధికారి తెలిపారు. సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్. ఎండి షఫీ మాట్లాడుతూ ఆశాలు ఇంటింటికి తిరిగి కుష్టు వ్యాధి బాధితులను గుర్తించాలని సూచించారు. ఇంటింటి సర్వేలో భాగంగా తల నుండి కాలు వేళ్ళ వరకు క్షుణ్ణంగా పరిశీలించి కుష్టు వ్యాధి లక్షణాలు గుర్తించాలని చెప్పారు. వెళ్లిన ప్రతి ఇంటికి చాక్ పీస్ తో మార్క్ వేయాలని అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధి త్వరితగతిన గుర్తిస్తే బాధితులకు అవసరమైన చికిత్స అందించి వారిలో అంగవైకల్యంలో పెంచకుండా నిరోధించే అవకాశం ఉందని తెలిపారు. కుష్టు వ్యాధి పట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు శేఖర్, ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి తదితరులు పాల్గొన్నారు.



**ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ :** మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రతగా ఉంచుకోవడం మనందరం బాధ్యతగా భావించాలని సూచించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది చేత మానవహారం ఏర్పాటు చేసి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ గా మార్చుటకు ముందడుగు వేసి, తమ వంతు కృషి చేస్తామని వారి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ, హెల్త్ సూపర్వైజర్ శేఖర్, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత

# మన అందరి బాధ్యత

**అగళి మేజర్ న్యూస్:** గ్రామంలోని వీధులలోని రోడ్లను చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యతని ఎంపీడీవో యాద వేంద్ర అన్నారు. శనివారం అగళి గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యాదవేంద్ర మాట్లాడుతూ అగళి మండలాన్ని పరిశుభ్రమైన మండలంగా జిల్లాల్లోనే మొదటి స్థానంలో నిలపాలనే లక్ష్యంతో అధికారులు పని చేయాలని సూచించారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యాలయాలు, నివాసిత ప్రాంతాలు, గ్రామ పంచాయితీలు, పాఠశాలలు,ఆసుపత్రులు, బస్టాండ్ లు, తదితర ప్రదేశాల్లో స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం ద్వారా శుభ్రపరచాలన్నారు . తడి చెత్త,పొడి చెత్తను వేరు చేసి ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు అందజేయాలని ఆయన సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛ పరిసరాలను అందించే లక్ష్యంతో పని చేయాలన్నారు. ప్లాస్టిక్ ఉపయోగంపై ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాలని, ప్లాస్టిక్ రహిత మండలాన్ని నిర్మించే దిశగా అడుగులు వేయాలని



ఆయన తెలిపారు. స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. వీధుల్లో చెత్తను వేయరాదని కోరారు. మురుగు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసి, బ్లీచింగ్ చల్లాలని గ్రీన్ అంబాసిడర్లకు ఆదేశించారు. అనంతరం బస్టాండ్ ఆవరణంలో ప్రజలతో కలసి మానవహారంగా ఏర్పడి స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞను చేశారు. అగళిలోని, బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ నందు పారిశుధ్యం, కాలువలు, తాగునీటి పైపు లైన్లను నిశితంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలోజడ్పిటిసి ఉమేష్,ఎంపీడీవో యాదవేంద్ర,పంచాయతీ సెక్రెటరీ రంగనాథ్,ఇంజనీర్ అభిజిత్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరాధ్య దైవం ఎన్టీఆర్

**దేశ, తెలుగు ప్రజలకు స్ఫూర్తి ప్రదాత..**

**ఘనంగా పుట్టపర్తి టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ 29 వర్ధంతి**

**టిడిపి కార్యాలయాలపై రెప రెప లాడిన టీడీపీ జెండా**

**తెలుగు ప్రజలకు స్ఫూర్తి ప్రధాత అన్న ఎన్టీఆర్..**

**మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**కొత్తచెరువు మేజర్ న్యూస్ :** తెలుగు ప్రజలకు స్ఫూర్తిదాత అన్ని వర్గాల అభ్యున్నతికి ,సంక్షేమం కోసం అనేక సంస్కరణలు తీసుకువచ్చిన పేద ప్రజల మహెూన్నత వ్యక్తి నటసార్వభౌముడు, ప్రజల ఆరాధ్య దైవం, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు. నేడు అన్న నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సీనియర్ టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలసి పుట్టపర్తి టీడీపీ కార్యాలయం వద్ద టీడీపీ జెండా ఎగురవేసారు. ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి లు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అదే స్ఫూర్తితో సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వ విధాన నిర్ణయాల వల్ల విశాఖ ఉక్కు మూతపడేలా కార్మికులను వీధి పాలు చేశారన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరు మాసాల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పించి నేడు విశాఖ ఉక్కు పరిశ్రమకు 11,400 కోట్లు ఆర్థిక సాయం తీసుకువచ్చారని అందుకు ప్రధాని నరేంద్ర మోడీ కి ,ముఖ్యమంత్రి చంద్రబాబు కి , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలపారు. పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయం లో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు కార్మికులకు కేకులు మిఠాయిలు పంచిపెట్టారు. పుట్టపర్తిలో పట్టణ కన్వీనర్ రామాంజినేయులు, ఆధ్వర్యంలో టిడిపి ,కూటమి సీనియర్ నాయకులు , కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు . ఎనుములపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పండ్లు ఎమ్మెల్యే మాజీ మంత్రి చేతుల మీదుగా టిడిపి కూటమి నాయకులు పంపిణీ చేశారు. అనాథాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.

**పుట్టపర్తి లో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాజీమంత్రి.**



పుట్టపర్తి పట్టణంలో నీ మున్సిపల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు ,కూటమి పార్టీల నాయకులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు .పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణం పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేశారు.

**కొత్త చెరువులో భారీ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

కొత్తచెరువు మండల కేంద్రంలో టిడిపి కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. మండల కేంద్రంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి వారు పూలమాలవేసి నివాళులర్పించారు. అక్కడే టిడిపి కూటమి నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను ఎమ్మెల్యే ,మాజీ మంత్రి చేతుల మీదుగా కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు.కొత్త చెరువు మండల కన్వీనర్లు శ్రీనివాసులు , రామకృష్ణ, సాలెక్కగారి శ్రీనివాసులు, మాజీ జెడ్పీటీసీ లక్ష్మీనారాయణ ,మాజీ సర్పంచ్ శివ ప్రసాద్ ,కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, మాణిక్యం బాబా, మాధవి, రాధమ్మ , సురేష్ ,కిష్టప్ప ,టీడీపీ సర్పంచ్ లు ,ఎంపీటీసీ లు, టీడీపీ కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బుక్క పట్నం లో కన్వీనర్ మల్లి రెడ్డి ఆధ్వర్యంలో పుట్టపర్తి రూరల్ పెడబల్లి లో కన్వీనర్ విజయకుమార్ , శ్రీరామ్ నాయక్,బోమ్మయ్య ఆధ్వర్యంలో నల్లమాడ మండల కన్వీనర్ శంకర్ ఆధ్వర్యంలో , ఓడి చెరువు మండల కేంద్రంలో కన్వీనర్ జయ చంద్ర,మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో , కొండక మార్ల లో జాకీర్ ,రామాంజి ,రాజారెడ్డి ఆధ్వర్యంలో ఆమడ గూరులో మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ కార్యాలయాల్లో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు టిడిపి జెండా ఎగురవేసి ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. అన్ని మండలాల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు టీడీపీ సీనియర్ నాయకులు, కూటమి నాయకులతో కలసి రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు... ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేశారు

# అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు

**డీఎస్పీ విజయ్ కుమార్**

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** అక్రమ మద్యం రవాణా, గ్యాంబ్లింగ్ తదితర అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించినట్లు పుట్టపర్తి డీఎస్పీ విజయ్ కుమార్ స్పష్టం చేశారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ను సిఐ నరేందర్ రెడ్డితో కలసి సందర్శించారు. ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పరేడ్ ను నిర్వహించారు. పేరేడ్ సమయంలో సిబ్బంది ఫిట్నెస్, సిబ్బంది పనితీరును, ఆపై రికార్డులను పరిశీలించారు. మండలం లో ఎటువంటి చోరీలు జరుగకుండా ఎప్పటి కప్పుడు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎస్ఐ మల్లికార్జున రెడ్డికి సూచించారు. మండలం లో రోడ్డు విస్తరణ లో భాగంగా 716 జి, వెళ్తున్నాయి. ఈ రహదారులపై ప్రమాదాలు



జరగకుండా నివారణ చర్యల పట్ల ముందస్తు సూచనలు జాగ్రత్తలు చూడాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్రాముడు, జమేదార్లు వెంకటేశ్వర్లు, రమణ, పోలీసులు లోకేష్, బాబ్జాన్, గోవర్ధన్ రెడ్డి, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతినీ పురస్కరించుకొని శనివారం ఆ పార్టీ నాయకులు మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని కొండకమర్ల లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించడం జరిగింది. కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లేపాక్షిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణములో మండల టిడిపి నాయకులు ఈ జయప్ప మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదట ఎన్టీఆర్ విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలుగు ప్రజల సంక్షేమం కోసం అనేక సంస్కరణలు తీసుకువచ్చి ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసిన ఘనత కేవలం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు దక్కిందని నాయకులు పేర్కొన్నారు .అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఎన్టీఆర్ రామారావు అమర్ రహే అనినినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, రామాంజనమ్మ, ఈడిగా చంద్ర, మారుతి ప్రసాద్, డిష్ మంజు, గోవిందు, వెంకటేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి... దివంగత ఎన్టీఆర్

**ఉరవకొండలో ఘనంగా దివంగత ఎన్టీఆర్ 29వ వర్ధంతి**





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకము రామారావు అని తెదేపా మండల కన్వీనర్ ఎన్. విజయభాస్కర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవినేని పురుషోత్తం, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రేగాటి నాగరాజు, మండల పార్టీ కార్యదర్శి జంగడి గోవిందు, మాజీ ఎంపీపీ కేజే కుల్లాయప్ప, ప్యారం కేశవానంద, ఎం రామాంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్ అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక తెదేపా కార్యాలయంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలను తెదేపా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి పాత స్టేట్ బ్యాంకు మీదుగా కవిత హెూటల్ సర్కిల్ వరకు దివంగత ఎన్టీఆర్ చిత్రపటంతో భారీ ప్రదర్శన చేపట్టారు. అక్కడ భారతరత్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దివంగత ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన సేవలను కొనియాడారు. సినీ రంగంలోనే కాకుండా రాజకీయాల్లోనూ ఆయన తన ముద్ర వేసుకున్నారని కీర్తించారు. నిరుపేదలకు కూడు, గుడ్డ, నీడ కల్పించాలన్న సంకల్పంతో రెండు రూపాయలకే కిలో బియ్యం, చీర, ధోవతి, ప్రభుత్వ గృహ నిర్మాణాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన తెదేపా నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని కవిత హెూటల్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన భారీ ఎన్టీఆర్ కటౌట్ వద్ద ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వారి సహాయకులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వేల్పుల శ్రీనివాసులు, పాతపేట గోవిందు, మాజీ ఎంపీటీసీ సుంకన్న, ఈడిగ జగదీష్, వార్డు సభ్యులు రామాంజనేయులు, ఎస్సి విభాగం నాయకులు వరప్రసాద్, ఉప్పర శీన, తాజుద్దీన్, నిమ్మల ప్రసాద్, శంకర సుదర్శన్, నరేష్, కురుబ రమేష్, తిప్పారెడ్డి, దండా కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు

**- హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారధి**

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** దేశ ప్రపంచానికి తెలుగు కీర్తిని చాటి చెప్పిన మహనీయుడు నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు అని హిందూపురం తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ సభ్యుల బి.కె పార్థసారథి పేర్కొన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు మరణం లేని మహారాజుగా వెలుగొందుతున్నారని బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత కూడు గూడు గుడ్డ అనే నినాదంతో పేదలకు పక్కా గృహాలు రెండు రూపాయలకే కిలో బియ్యం, చీర దోవతి కార్యక్రమాలను తీసుకొచ్చిన ఘనత నటసార్వభౌమ



నందమూరి తారక రామారావుదని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, జివిపి నాయుడు, నరసింహులు, శ్రీనివాసులు, బోరుగోపాల్, జెసిబి మారుతి, గోపాల్ యాదవ్, అత్తర్ కదిర్, నరసింహులు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్
# చంద్రబాబు ధ్యేయం

**-ధర్మవరం హిందూస్మశాన వాటికలో సమీపంలో స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివాస్**
**-స్మశాన వాటిక సమీపంలో పార్క్ ఏర్పాటు**
**-స్థలాన్ని శుభ్రం చేసి మొక్కలు నాటిన శ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వచ్ఛత వైపు నడిపించేలా అడుగులు వేస్తున్నారని.. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. ధర్మవరంలోని హిందూ స్మశానవాటిక సమీపంలో పార్క్ ఏర్పాటు ప్రాంతంలో ఆంధ్రా-స్వచ్ఛ దివాస్-2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్, మున్సిపల్ అధికారులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. హిందూ స్మశానవాటిక సమీపంలో కొత్తగా పార్కు ఏర్పాటు చేపట్టిన స్థలంలో ముళ్ల కంపలు, చెత్తా చెదారాన్ని శుభ్రం చేశారు. శ్రీరామ్ స్వయంగా ఈ పనుల్లో భాగస్వామ్యమయ్యారు. అనంతరం మొక్కలు నాటి నీరు పోశారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో దెబ్బతిందని.. స్వచ్ఛత విషయాన్ని గాలికొదిలేశారన్నారు. ఎంత సేపు స్వార్థ రాజకీయాలే కనిపించాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఓ వైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో పాటు ప్రజల ఆరోగ్యం విషయంపై కూడా దృష్టి సారించారన్నారు. దేశంలో స్వచ్ఛ రాష్ట్రాల్లో ఏపీని ముందు వరుసలో నిలిపే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ముందుగా మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే.. రాష్ట్రం స్వచ్ఛత వైపు నడుస్తుందని అభిప్రాయపడ్డారు. ఇక నుంచి ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ఉంటుందని ప్రజలంతా ఇందులో పాల్గొనాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏపీ సీడ్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కమతం కాటమయ్య, సంద రాఘవ, జిల్లా అధికార ప్రతినిధి శ్రీశైలం పురుషోత్తం గౌడ్, మహేష్ చౌదరి, కొత్తపేట ఆది, బొట్టు కృష్ణ, జింకల రాజన్న, పూజా మొబైల్ సాయి, వీరన్న, సాగునీటి సంఘం అధ్యక్షులు రేనాటి శ్రీనివాసులు, రామ్పురం శీనా, రాజు తదితరులు పాల్గొన్నారు

## రైల్వేస్టేషన్లో ప్రయాణీకుల
# సౌకర్యాలపై సమావేశం



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం రైల్వేస్టేషన్లో ప్రయాణీకులకు కల్పించాల్సిన కనీస సౌకర్యాలపై రైల్వే వినియోగదారుల సలహాసంఘం సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో రైల్వేస్టేషన్ మాస్టర్ చల్లా నరసింహనాయుడు, సలహాసభ్యులు విశ్వనాథ్, కోటి వెం కటేశ్,కమర్షియల్ ఇన్స్పెక్టర్ గోనుగుంట్ల సూర్యనారాయణ, ముఖ్య ఆరోగ్యపర్యవేక్షకుడు దామోదర మూర్తి, ఎలక్ట్రికల్ ఇంజనీర్ కిరణ్ కుమార్, అసిస్టెం ట్ సబ్ ఇన్స్పెక్టర్ రైల్వే పోలీసు అధికారి యాదయ్య, వర్క్స్ ఇంజనీర్ ఉమేశ్, చీఫ్ టికెట్ ఇన్స్పెక్టర్ మహబూబ్బాషాలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు అం శాలపై చర్చించారు. ప్రదానంగా అన్ని ప్లాట్ఫారంలో తాగునీటి సౌకర్యం కల్పిం చాలని, లిఫ్ట్, ఎస్కలేటర్ సౌకర్యాన్ని అత్యవసరంగా కల్పించాలని, నాలుగు మరియు ఐదు కదిరి తిరుపతికి వెళ్లే ప్లాట్ఫారం లైన్లో బుకింగ్ కౌంటర్ గానీ ఏటీఎం ఏజెంటు గానీ ఏర్పాటుచేయాలని, స్టేషన్కి కదిరివైపు నుండి 2వ అప్రోచ్ రోడ్డును చెట్లు పొదలు తొలగించి సరైన రోడ్డుసౌకర్యం కల్పించాలని తదితర సౌకర్యాలపై చర్చించి రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తామని వారు పేర్కొన్నారు.

## గోరంట్లలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సర్కిల్లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పాలు బ్రెడ్ లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ సోమశేఖర్ మాట్లాడుతూ దివంగత మహానేత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు స్థాపించిన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలని నేటికీ ప్రభుత్వాలు పేర్లు మార్చి కొనసాగిస్తున్నారని, ఆ మహనీయుడి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, టిడిపి జిల్లా కార్యదర్శి బీరే వేణుగోపాల్ రాయల్, పార్లమెంట్ మైనారిటీ కార్యదర్శి షేక్ అజ్మతుల్లా, ఎన్జీవో సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, బాలకృష్ణ చౌదరి మాజీ సర్పంచ్ నరేష్ నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, ఉత్తమ రెడ్డి, నిడుమామిడి, కన్నారెడ్డి, ఉమర్ ఖాన్, శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ వెంకట రంగారెడ్డి, లక్ష్మీనారాయణ రుషబదేవుడు, నరసింహులు, లక్ష్మీ నరసు, పుల్లేరు చెరువు నీటి సంఘం అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, రవి నాయక్, కట్టుబడి ఆంజనేయులు, తిరుపాల్, అన్నపూర్ణ హొటల్ ఆదినారాయణ, సోమశేఖర్, చాంద్ భాషా, అనుమొల్లు హరి, మనోహర్, చలపతి తదితరులు పాల్గొన్నారు.



## బాధితులకు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే

**-అధైర్య పడొద్దు అండగా నేనుంటాను.. ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ**



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండల కేంద్రానికి చెందిన టీడీపీ కుటుంబ సభ్యుడైన ఎట్టి పెద్దన్న ఈ మధ్యనే అనారోగ్యంతో మరణించగా శనివారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ అయన కుటుంబ సభ్యులను పరామర్శించి అయన భార్యకు 10వేలు ఆర్థికసహాయం అందజేశారు. అలాగే అదే గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి వైద్యచికిత్స అనంతరం వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న తలారి తిరుపాలు , పెరాలసిస్ వ్యాధితో బాధపడుతున్న అయన భార్యను స్థానిక మండల, పంచాయతీ నాయకులతో కలసి పరామర్శించి 20వేలు ఆర్థిక సహాయం అందజేశారు. బాధితులతో మాట్లాడుతూ అధైర్య పడవద్దు అని మీ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, మండల కన్వీనర్ సుధాకర్, తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు, మాజీ ఎంపీపీ పరందామ యాదవ్, గుర్రం శ్రీనివాసులు, పూజారి అక్కులప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం బూదిలి గ్రామ పంచాయతీ నందు జిల్లా కలెక్టర్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది. బూదిలి గ్రామ పంచాయతీ బూదిలి గ్రామం నందు నిర్మించిన క్యాటిల్ షెడ్ పనిని తనిఖీ చేయడం జరిగినది. క్యాటిల్ షెడ్ ను నిర్మించుకున్న లబ్దిదారుడు జి శ్రీరాములుతో ముఖాముఖి మాట్లాడటం జరిగినది. క్యాటిల్ షెడ్ వలన ఎలాంటి ఉపయోగం ఉంది లబ్ది దారులకు ప్రయోజనకరంగా ఉంటుందా లేదా అని లబ్దిదారునితో కలెక్టర్ అడగడం జరిగినది. రైతు చాలా ఉపయోగకరంగా ఉన్నది అని తెలియచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా గౌరవ పథక సంచాలకులు కె. విజయ ప్రసాద్, డ్వామా సిబ్బంది గోవర్ధన్, హరి, అదనపు కార్యక్రమ అధికారి వరప్రసాద్, ఉపాధి సిబ్బంధి, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది.

## యుగపురుషుడు, నందమూరి తారక రామారావు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** విశ్వవిఖ్యాత నటసార్వ భౌము డు యుగ పురుషుడు అన్న నందమూరి తారక రామా రావు అని 29వ వర్థంతి లో తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు శనివారం పెను కొండ పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు, ఎన్టీఆర్ దేశానికి రాష్ట్రానికి చేసిన సేవలను టిడిపి నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నారాయణస్వామి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, మండల కన్వీనర్ సిద్దయ్య టౌన్ కన్వీనర్ శ్రీరామ్ యాదవ్, రంగేపల్లి వెంకటరమణ, ముని మడుగు వెంకటరాముడు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, నాయకులు రాంపురం శ్రీనివాసులు, కోనాపురం నారాయణ స్వామి, రామలింగ, రఘు, జఫ్రుల్లాఖాన్, లక్ష్మి నారాయణ రెడ్డి, సూర్యనారాయణ, త్రివేంద్ర నాయుడు, బాబుల్ రెడ్డి, షౌకత్ సుబ్రహ్మణ్యం, పులుగూర శ్రీనివాసులు, మంజు, లక్ష్మి దేవమ్మ, నజీర్, షమూన్, సలీం, చిన్న రాయుడు, సోము, బాబిరెడ్డి, గోపాల్, సాయి రమేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం




**రొద్దం, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం లో శనివారం అధికారులు, ప్రజా ప్రతినిధులు, పలు ప్రాంతాలలో డ్రైనేజీలు, చెత్త కుప్పలను, శుభ్రం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని ఈవోపీఆర్డి, గోవిందప్ప, స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు మాధవ నాయుడు, చంద్రమౌళి, నరహరి, అశ్వత్ నారాయణ, ఎస్ అక్బర్, చెన్నకేశవులు, చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలిపిన వ్యక్తి ఎన్టీఆర్

### - ధర్మవరం లో ఘనంగా వర్ధంతి

**ధర్మవరం మేజర్ న్యూస్:** తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలిపిన వ్యక్తి ఎన్టీ రామారావు అని,పేదల పెన్నిది, బడుగుల అభివృద్ధికి పాటుపడిన వ్యక్తి నంద మూరి తారక రామారావు అని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణం లోని గాంధీనగర పార్టీకార్యాలయం వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పరిటాల శ్రీరామ్ పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం అక్కడి నుంచిర్యాలీ నిర్వహిస్తూ ఎన్టీఆర్ సర్కిల్కు చేరుకుని అక్కడ ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసిన ఘనత గతంలో ఎన్టీఆర కు, చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. కూడు, గూడు, గుడ్డ అనే నినాదం తో పేదలను ఆదుకున్న మహోన్నత నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ లాంటి మహనీయుడు మన రాష్ట్రంలో పుట్టడం ఆంధ్రప్రదేశ్ చేసుకున్న అదృష్టమని పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోఏపీసీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్




డైరెక్టర్ కమతంకాటమయ్య, టీడీపీనాయకులు చింతలపల్లిమహేశ్ చౌదరి, మద్దిలేటి, పణికుమార్, సంధారాఘవ, పురుషోత్తంగౌడ్, చింతపలుసు పెద్దన్న, ముత్యాలప్పనాయుడు, నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లిషరీప్, అంబటిసనత్, గిరక నాగేంద్ర,బీరే శ్రీనివాసులు,అత్తరహీంబాషా, రాంపురం శీన, గంగారపు రవి, బట్ట ధనుంజయ,హేమరాజు,రాజ్ కుమార్నాయుడు, వెంకటనారాయణ, షామీర్,కాకర్ల మస్తాన్ భాష, బొట్టుకిష్ట,జింకాపురుషోత్తం, కొత్తపేట ఆది, తలారిచంద్రమోహన్, జింకలరాజన్న, బొట్టు కిష్ట, బోగే నాగేంద్రరెడ్డి, పూజ మొబైల్ సాయి, లింగప్ప, చిన్న వీరప్ప, చీమలరామాంజి, పల్లపురవీంద్ర, రావులచెరువు కులాయప్ప, సలీంభాష,చిలకల ఫక్రుద్దీన్, పాల్గొన్నారు.



## ఘనంగా తాడిమర్రిలో ఎన్టీఆర్ వర్ధంతి

**తాడిమర్రి .మేజర్ న్యూస్:** తాడిమరి మండల కేంద్రంలో వ్యవస్థాపకుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత తెదేపా మండల కన్వీనర్ కూచి రాము, టీఎన్ టియుసి జిల్లా ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్ష ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తెదేపా కార్యకర్తలతో కలసి ప్రధాన వీధుల గుండా ఎన్టీఆర్ చిత్రపటం చేత పట్టుకుని ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా కార్యకర్తలు నాయకులు ఎన్టీఆర్ అమర్ రహే హై ఎన్టీఆర్ అమర్ రహే హై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆయన చేసిన సేవలను మననం చేసుకుంటూ ప్రధాన కూడలియందు ఎన్టీఆర్ చిత్రపటం ఉంచి పూలమాలవేసి నివాళు లర్పించారు. కాసేపు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కూచి రాము మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆయన మరణించి నేటికి 29 సంవత్సరాలు అవుతుందని అదేవిధంగా ఆంధ్రప్రదేశ్లో పెద్ద ఎత్తున ఆంధ్రుల అభిమానాన్ని ఆంధ్రుల గుండెల్లో గూడు కట్టుకున్న నేత నందమూరి తారక రామారావు అని ఆయన చేసిన సేవలను ఆయన ప్రజల్లో ప్రజాస్వామ్యం ప్రజాస్వామ్య వ్యవస్థ పలు ప్రయోగాత్మక వాటిని ప్రజలకు అర్థమయ్యేలా ప్రజలకు అందుబాటులో ఉండాలని మార్పులు తీసుకొచ్చారని నటనలో ఆయన చేసిన విభిన్న సినిమాలు విభిన్న కథనాల రావీనుడని కొనియాడారు అనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో రోగులకు పాలు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్ తెదేపా మండల నాయకులు పక్కిరారెడ్డి ,ముసుగు శ్రీనివాసులు కాకర్ల చంద్రశేఖర్, కప్పల గంగయ్య ,ఎస్సీ ఎస్టీ సెల్ పకీరుగాల గణేష్ ,పాపా నాయుడు, శివంపల్లి ,రంగయ్య మురళి గౌడ్ ,మండల ప్రజలు తెదేపా కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛదివస్ కార్యక్రమం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా ప్రతిష్టాత్మక కార్యక్రమం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో హిందూపురంలో ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్, కౌన్సిలర్లు, ఉమ్మడి కూటమి పార్టీ నాయకులు వార్డుల పరిధిలో పాల్గొన్నారు. స్థానిక రహమత్ పుర్ సర్కిల్ నందు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రతినెలా మూడో శనివారం ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆ రోజున మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ప్రజాప్రతినిధులు నాయకులు ప్రజలతో మమేకమై ఆయా వార్డు పరిధిలో పరిశుభ్రతకు పాటుపడాలని తెలిపారు. వీధులు శుభ్రం చేయడం రోడ్డుపక్కల పిచ్చి మొక్కలు తొలగించడం తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించడం అదేవిధంగా చెత్తాచెదారంపై ప్రజలకు తెలియజేపి చెత్తను చెత్త బండిలోకి అందించే విధంగా ప్రజలకి తెలియ చెప్పాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ప్రజారోగ్యాన్ని కాపాడమే పరమావిధిగా అందరు కలిసి ముందుకు నడవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ మోహన్, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, కౌన్సిలర్లు రాఘవేంద్ర, సతీష్ కుమార్, మంజుల, అయుబ్, ఆదిల్ నాయకులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ రిక్రూట్మెంట్‌లో గాయపడిన అమ్మాయిని హాస్పిటల్ కి తరలించిన సత్యసాయి జిల్లా ఎస్పీ

### మెరుగైన వైద్యం కోసం మదనపల్లి హాస్పిటల్‌కు తరలింపు



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లాలో జరుగుతున్న పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్మెంట్ సమయంలో ఓ మహిళ గాయపడడంతో వెంటనే చిత్తూరు జిల్లా పోలీస్ రిక్రూట్మెంట్ ఇంచార్జ్ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ సంబంధిత సిబ్బంది ద్వారా హుటాహుటిన వెంటనే వైద్యం నిమిత్తం హాస్పిటల్ కి తీసుకెళ్లారు. వాయల్పాడుకు చెందిన షకీలా శనివారం జరిగిన కానిస్టేబుల్ పోలీస్ రిక్రూట్మెంట్ పోటీలలో 1600 మీటర్ల పరుగు పందెంలో కాలుజారి కింద పడ్డారు. అయితే ఆమెకు ఫ్రాక్చర్ కావడంతో వెంటనే ఇంచార్జిగా విధులు నిర్వహిస్తున్న ఎస్పీ ఈ సమాచారం పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్ రవి ప్రకాష్ ఐపీఎస్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. చిత్తూరు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆమెను పరామర్శించి వైద్యులను సంప్రదించి వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకున్నారు. వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం ఎస్పీ వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆమెను మదనపల్లిలోని హాస్పిటల్ కు తీసుకెళ్లెందుకు కావలసిన ఏర్పాట్లను చేసి గాయపడిన మహిళను వాహనం ద్వారా మదనపల్లి పంపించారు. చిత్తూరు జిల్లాలో జరిగిన పోలీస్ రిక్రూట్మెంట్ లో అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు పాల్గొన్నారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఎస్పీ స్వయంగా రాత్రి 11 గంటల వరకు రిక్రూట్మెంట్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## ప్రేమ, శాంతికి.. వివేకానికి గీటురాళ్లు...బ్రహ్మకుమారి కేంద్రాలు

**తనకల్లు, మేజర్ న్యూస్:** బ్రహ్మకుమారీస్ కేంద్రాలలో ఉండే మహిళలు ప్రేమ, శాంతికి వివే కానికి ధీటురాళ్లుగా నిలిచారని బ్రహ్మ కుమారి నిర్మల సిస్టర్ పేర్కొన్నారు. ఆధ్యాత్మిక గురువు బ్రహ్మకుమారిస్ వరల్డ్ స్పిరిచువల్ యూనివర్సిటీ రూపకర్త అయిన బ్రహ్మ బాబా వర్ధంతి వేడుకలు శనివారం మండల కేంద్రంలోని బ్రహ్మ కుమారిస్ ఈశ్వరియే విశ్వవిద్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆయన ప్రారంభించిన ఈ కేంద్రాల ద్వారా జీవన శైలి విప్లవం లక్షలాది మంది తమను తాము సృష్టించుకునేందుకు ప్రేరేపించిందని, ఆయన బోధనలు, జీవనం నైపుణ్యాలు కాలానికి పరీక్షగా నిలి చాయన్నారు. 1937 సంవత్సరంలో 8 మంది యువతులతో ప్రారంభించి, తన ఆస్తులన్నింటినీ ట్రస్ట్ కే అప్పజెప్పి భారతదేశమంతటా అనేక బ్రహ్మకుమారి కేంద్రా లను విస్తరించి, 1969 లో తుదిశ్వాస విడిచారన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమారి కేంద్రానికి సంబంధించిన మహిళలు, వెంకటేష్, ప్రజలు పాల్గొన్నారు.



## రొళ్ల లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం.



**రొళ్ల మేజర్ న్యూస్:** దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతినెల మూడవ శనివారం మన రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా రొళ్ల మండల కేంద్రంలో శనివారం రోజు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ దాసిరెడ్డి రొళ్ల,మాజీ సర్పంచ్,రొళ్ల ఎంపీడీవో, ఇతర అధికారులు,తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించిన డాక్టర్ సురేష్



**బుక్కపట్నం మేజర్ న్యూస్:** బుక్కపట్నం మండల కేంద్రం లోని శనివారం డాక్టర్ సురేష్ హెల్త్ సూపర్వైజర్ రామ్మోహన్ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరము నందు వైద్య సిబ్బందికి సమావేశం నిర్వహించారు డాక్టర్ సురేష్ మాట్లాడుతూ ఈనెల 20 తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు జరుపు వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ఆశా వర్కర్ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేయాలన్నారు పి ఎస్ సి పరిధిలోని అన్ని గ్రామాలలో సర్వే నిర్వహించి కుష్టు రోగులను గుర్తించి వైద్యాధికారి వద్దకు పంపాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రతి ఆశ వర్కర్లు, ప్రతి వ్యక్తికి శరీరంపై రాగి రంగు స్పర్శ లేని మచ్చలను చేతులు కాళ్లు బలహీనంగా ఉన్న అలాంటి వారిని గుర్తించి వైద్యాధికారి దగ్గరికి పంపించవలసిందిగా అలాగే ప్రతి గ్రామంలో ఈ కుష్టి వ్యాధిపై ఉన్న అపోహలను తొలగించాలని వైద్యాధికారి తెలిపారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ లింగా రామ్మోహన్ హెల్త్ అసిస్టెంట్ మురళీకృష్ణ, అబీద్ భాషా ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన కరెంటు తీగలు భయాందోళనలో ప్రజలు..



**రొళ్ల మేజర్ న్యూస్:** రొళ్ల మండల పరిధిలో చెట్లకు ఆనుకుని ప్రమాదకరంగా మారిన విద్యుత్ వైర్ల వల్ల ప్రజలు భయంతో బతకాల్సిన పరిస్థితి ఏర్పడింది ప్రధానంగా వర్షాలు పడితే కరెంటు తీగల నుండి చెట్లకు విద్యుత్ సరఫరా సులభంగా పాకుతుంది..మడకశిర నియోజకవర్గం రొళ్ల మండల పరిధిలో గల రత్నగిరి కాకి కి వెళ్లే రోడ్డు మార్గంలో చెట్లకు అనుకుని ప్రమాదపు అంచుల్లో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది విద్యుత్ వైర్ల బారిన మూగజీవాలు పడితే అవి మరణించే అవకాశం అధికంగా ఉన్నాయి ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోక ముందే సంబంధిత విద్యుత్ అధికారులు శ్రద్ధ వహించి విద్యుత్ వైర్లను సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరికీ ఆరోగ్యం.



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మనందరికీ ఆరోగ్యమని జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీమతి యామిని అమెస్వర్ణాంధ్ర -స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా డీఎఫ్ఓ టి చక్రపాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినెల మూడవ శనివారం పరిచారాలను పరిశుభ్రంగా ఉంచుకొని, గ్రామ స్థాయిలో సైతం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దీని ద్వారా అందరూ ఆనందంగా ఉండటమే కాక ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. కావున ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని కార్యాలయాల పరిసరాలలో గ్రామాలలో చేపట్టాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా కార్యాలయం ముందు పరిసరాలను పరిశుభ్రం చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బుక్కపట్నం రేంజ్ ఆఫీసర్ శ్రీమతి యామిని సరస్వతి సూపర్డెంట్ దామోదర్ డి ఆర్ ఓ హుస్సే నప్ప ఎఫ్ ఎస్ ఓ ఐజాక్ బాబు, చంద్ర నాయక్, రేంజర్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 6మండలాల్లో యుగపురుషుడు ఎన్టీఆర్ విగ్రహాలు

**-ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నిర్ణయం తీసుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీత**
**-రామగిరిలో ఎన్టీఆర్ వర్ధంతి.. భారీగా హాజరైన పార్టీ శ్రేణులు**



**రామగిరి మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు కీ శే నందమూరి తారక రామారావు గారి పేరు తెలుగుజాతి ఉన్నంత వరకు చిరస్థాయిగా ఉంటుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతిని పెద్దఎత్తున నిర్వహించారు. భారీగా తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తల నడుమ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో వైద్య చికిత్స పొందుతున్న వారికి పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. వారి ఆరోగ్య పరిస్థితిని, చికిత్సలు అందుతున్న తీరు గురించి ఎమ్మెల్యే సునీత ఆరా తీశారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయనతో పరిటాల కుటుంబానికి ఉన్న అనుబంధం గురించి స్మరించుకున్నారు. ఎన్టీఆర్ పిలుపు మేరకే పరిటాల రవి రాజకీయాల్లోకి వచ్చారన్నారు. ఆ రోజు ఎన్టీఆర్ లేకపోతే.. రవి రాజకీయాల్లోకి వచ్చి ఉండే వారు కాదన్నారు. ఎన్టీఆర్ మా కుటుంబానికి ఎంతో అండగా నిలిచారన్నారు. నేడు మా కుటుంబం ఈ స్థాయిలో ఉందంటే ఆరోజు ఎన్టీఆర్, ఈ రోజు చంద్రబాబేనన్నారు. ఎన్టీఆర్ రాజకీయాల్లో తెచ్చిన మార్పులు, ఆయన తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు ఎప్పటికీ స్ఫూర్తిగా ఉంటాయన్నారు. ఎన్టీఆర్ స్థాపించిన ఈ పార్టీని ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటు చేసేలా నిర్ణయం తీసుకున్నట్టు ఆమె వెల్లడించారు. వచ్చే వర్ధంతి లోపు ఈ విగ్రహాల్ని ఏర్పాటు చేస్తామని పరిటాల సునీత తెలిపారు... ఈ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు మాజీ ఎంపీపీ పరందామా యాదవ్ మండల కన్వీనర్ సుధాకర్ బి సి సెల్ అధ్యక్షుడు చిత్తరంజన్ తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు రాప్తాడు మహిళా సంఘం అధ్యక్షురాలు మజ్జిగ సుకన్య టిడిపి నాయకులు గుర్రం శ్రీనివాసులు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ గ్రామ కమిటీ అధ్యక్షులు పేపర్ శ్రీనివాసులు వ్యవసాయ సంఘం అధ్యక్షులు పూజారి అక్కులప్ప రాప్తాడు ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్ గోరంట్ల రామంజి నర వెంకటేష్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# తెలుగుజాతి ఔన్నత్యాన్ని చాటిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్

**-టిడిపి ఆవిర్భావం సంక్షేమానికి నాంది**
**-ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**





**కదిరి, మేజర్ న్యూస్:**తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పడంతో పాటు, తెలుగువారి ఉనికిని ప్రపంచవ్యాప్తంగా తెలియజేసిన మహోన్నత వ్యక్తి దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణం లోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఏడాది రెండు సార్లు ఎన్టీఆర్ ని గుర్తు చేసుకోవడం జరుగుతోందని, ఎన్టీఆర్ చేసిన సేవలు భావితరాలకు పరిచయం చేయాలన్న ఆలోచన తోనే నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలుగు జాతి ఉన్నంతకాలం ఎన్టీఆర్ గుర్తుంటారని, చరిత్ర గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. భారతదేశ రాజకీయాలను మలుపు తిప్పిన ఘనత ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీకే సొంతమన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే ఆలోచన విధానంతో తెలుగుదేశం పార్టీ స్థాపించడం జరిగిందని, టిడిపి ఆవిర్భావమే సంక్షేమ పథకాలకు నాంది అని వివరించారు. టిడిపి పార్టీ స్థాపించినప్పటి నుండి పేదలకు కిలో రెండు రూపాయలకే బియ్యం, పక్కా ఇల్లు నిర్మించడం, జనతా వస్త్రాలు, మహిళలకు ఆస్తిలో వాటా కల్పించిన ఘనత ఎన్టీఆర్ ది అన్నారు. పట్వారి, పెత్తందారి వ్యవస్థను నిర్మూలించి ఆర్థిక అసమానతలు లేని సమాజం రూపకల్పన చేసింది ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చి భారతరత్న ఇవ్వాలని కదిరి టిడిపి పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ ద్వారా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. కాలేపల్లి వద్దనున్న పివిఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన రక్తదాన ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమా నులు, అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. రక్తదానం చేయడానికి వచ్చిన పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మహిళా నాయకురాలు పర్వీన్ భాను, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, వాల్మీకి అనిల్ కుమార్ రెడ్డి, కేస్ బాహవుద్దీన్, మండలాల కన్వీనర్లు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్న వారిలో ఉన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**- ఘనంగా నివాళులు అర్పించిన**
**మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.**



**మడకశిర, మేజర్ న్యూస్ :** తెలుగు ప్రజలు ఆరాధ్య దైవంగా బావించే దివంగత మహానేత ఎన్టీఆర్ పేద ప్రజలకు చేసిన సేవలు మరువలేవని తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. స్థానిక పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద శనివారం ఎన్టీఆర్ 29 వ వర్ధంతి వేడుకలు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా తొలుతగా ఆయన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దివంగత మహా నేత ఎన్టీఆర్ ప్రభుత్వ పాలనలో రెండు రూపాయలకే కిలో బియ్యం పేద ప్రజలకు ఇచ్చిప్రజలలో మహోన్నత వ్యక్తి గా నిలిచి కీర్తి ప్రతిష్టలు సంపాదించిన వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచారన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం సీఎం చంద్రబాబు నాయుడు నారా లోకేష్ అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలకు అందించడమే కాకుండా రాష్ట్రంలో శాశ్వతమైన అభివృద్ధి పనులను చేపడు తున్నారని ఆయన తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం లో భాగంగా అక్కడకు వచ్చిన వారికి ఆయనే స్వయంగా అన్నం వడ్డించి పెట్టారు.అనంతరం మడ కశిర ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు వారు బ్రెడ్లు, పండ్ల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చా ర్జిలు,కౌన్సిలర్లు,సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు,కమిటీ సభ్యులు, తెదేపా సీని యర్ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు, మహిళలు పెద్ద పాల్గొన్నారు.



# తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి ఎన్టీఆర్





**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని శింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణి పేర్కొన్నారు. మండల పరిధిలోని నీలారెడ్డిపల్లి గ్రామంలో ఎన్టీఆర్ కి నివాళులర్పించిన అనంతరం శింగనమల మండల కేంద్రంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రారంభించారు. ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో రక్తదానం చేస్తున్న దాతలను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరామర్శించారు. ఈ సందర్భంగా టీడీపీ వ్యవస్థాపక కాలం నుంచి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన సీనియర్ నాయకులుకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పసుపల శ్రీరామ్ రెడ్డి, ఆకుల విజయకుమార్, దండు శ్రీనివాస్, మండల కన్వీనర్ అశోక్, టీడీపీ అధికార ప్రతినిధి ఓబుల్ పతి, దండువారిపల్లి ఆది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికచట్టాలఅమలులో ప్రభుత్వాల నిర్లక్ష్యం

**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** కార్మిక చట్టాలను అమలు చేయడంలో కేం ద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నాయని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్రనాయకులుడాక్టర్ ఆదిశేషులు పేర్కొన్నారు. స్థానిక ఎన్జీఓహోంలో శనివారం సీఐటీయూ, ప్రజా సంఘాల సమావేశాన్ని సీఐటీయూ మండల కన్వీనర్ జేవీరమణ అధ్యక్షతన నిర్వహిం చారు.ఈ సమావేశానికి యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి. జనవిజ్ఞాన వేదిక రాష్ట్రనాయకులుడాక్టర్ ఆదిశేషులు హాజరై ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు సంబంధించిన 44 చట్టాలను కేవలం నాలుగు కార్మిక కోడ్లుగా కుదిస్తున్నారని, కార్మికహక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. కార్మికుల ఎనిమిది గంటల పనివిదానాన్ని సాదించుకున్నారని, కానీ ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 12గంటలకు పనివిధానాన్ని తీసుకొస్తున్నారన్నారు. దీంతో కార్మికులపై పనిభారం పెంచుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నా స్వచ్ఛభారత్ కార్మికులకు



కేవలం రూ.6వేలు, మున్సిపల్ పాఠశాలలో పనిచేస్తున్న వారికి గౌరవ వేతనం రూ.4వేలు ఇస్తున్నారన్నారు.మున్సిపల్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు,ప్రభుత్వపాఠశాలలోపనిచేస్తున్న ఆయాలకు కనీస వేతనం అమలు చేసే విధంగా ఐక్యఉద్యమాల ద్వారా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని వారు పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో సీఐటీయూ మండల కో కన్వీనర్లు అయూబ్ఖాన్, ఎల్ ఆదినారాయణ, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు బొగ్గునాగరాజు, పట్టణ కార్యదర్శి జయచంద్ర, దస్తగిరిశ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి నేతల నడుమ సిసి హరిదాస్ జన్మదిన వేడుకలు

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రేడ్లు పంపిణి చేసిన కూటమి నేతలు సిసి హరి దాస్ 49 సంవత్సరాలు పూర్తి చేసుకుని సందర్భంగా కూటమినేతల సమక్షంలో ఆయన జన్మదిన కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కన్వీనర్ సిద్దలింగప్ప, హిందుపురం పార్లమెంటు తేదేపా కార్యదర్శి నీరుగంటి చంద్రా, వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, మాగే చెరువు సర్పంచ్ నరసింహులు, మాజి ఎంపిపి వెంకటేషులు, పట్టణ అద్యక్షులు వడ్డే సూరి, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్, సూర్యనారాయణ, మాజీ ఎంపీటీసీ కిష్టప్ప, పెయింటర్ రామాంజి, డియర్ సోమశేఖర్, రంగన్న గోపాల్, మహేంద్ర, జెసిబి శ్రీధర్, తేదేపా మహిళా నాయకురాళ్ళు అనసూయమ్మ, రత్నమ్మ, రామాంజనేయ, శ్రీదేవి, పాత్రికేయులు శ్రీనివాసులు, మహేష్,



జగదీష్, బాబా, శీన, మనోహర్, మధు, తదితర అభిమానులు పెద్ద ఎత్తున ఉన్నారు.

## మాదిగ ఉద్యోగుల

# సమాఖ్య బలోపేతమే లక్ష్యం

### ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎం ఈ ఎఫ్)ను బలోపేతం చేయడంలో భాగంగా అన్ని జిల్లాల పర్యటనలు చేస్తున్నామని ఆ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు మాదిగ అన్నారు. శనివారం నగరంలో ఉపాధ్యాయ భవన్ లో ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్ అధ్యక్షతన ఎం ఈ ఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు ముఖ్యఅతిథిగా దేవరపల్లి బిక్షాలు హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగుతున్న పోరాటాలకు అండగా మాదిగ ఉద్యోగుల సమాఖ్య నిలుస్తుందని అన్నారు. త్వరలోనే ఎస్సీ వర్గీకరణ సాధించడం ద్వారా మాదిగ ఉపకులాలకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లలో న్యాయం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాదిగలకు ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తారని నమ్మకం ఉందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరులకు, 30 ఏళ్లుగా ఈ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేస్తున్న కార్యకర్తలకు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలితం అంకితమని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అడ్డుకోకుండా మాలలు మాదిగలకు సహకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉమ్మడి రిజర్వేషన్లను ఏ కులం జనాభా




ఎంత ఉంటే అంత వాటా పంచుకోవడానికి అడ్డంకులు కనిపించడం న్యాయం కాదని అన్నారు. ఇప్పటికైనా మాలలు సామాజిక న్యాయం కోసం ఎస్సీ వర్గీకరణ సమర్థించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, జాతీయ కార్యవర్గ సభ్యులు సాకే అమర్ నాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లప్ప గారి గంగాధర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు రంగయ్య, రవిశంకర్, రాష్ట్ర గౌరవ సలహాదారుడు డాక్టర్ న్యామద్దల నరసింహులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ. హనుమంత రావు, ఉలవల నాగరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నగేష్, ప్రధాన కార్యదర్శి అశోక్, అదనపు ప్రధాన కార్యదర్శి నాగరాజు, కోశాధికారి పుల్లన్న, ఉపాధ్యక్షులు వై.రామన్న, సి.నాగరాజు, కిష్టప్ప, నాగేంద్ర, జిల్లా గౌరవ సలహాదారు కృష్ణమూర్తి, అనంతపురం నగర అధ్యక్షులు నాగభూషణం, తాడిపత్రి అధ్యక్షులు శ్రీహరి, కళ్యాణదుర్గం అధ్యక్షులు ఎర్రిస్వామి, ఉరవకొండ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షుడి జన్మదిన అభినందనల వెల్లువ



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని గీతా నగర్ నివాసులైన మాస్టర్ వీవర్, తొగటవీర క్షత్రియ సంఘం అధ్యక్షులు హరిదాసుకు ఘనంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, పలువురు పాత్రికేయులు, కుల సంఘ నాయకులు, మహిళలు, పెద్ద ఎత్తున జన్మదిన అభినందనలు వెల్లువా లభించింది. ఉదయం నుండే ఆయన స్వగృహంలో జన్మదిన వేడుకలను గుంపులు గుంపులుగా వెళ్లి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. తమకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన మేజర్ న్యూస్ ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు. కుల మతాలకతీతంగా రాజకీయ పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేయడం ఆనందదాయకమని పలువురు వ్యక్తపరిచారు. సందర్భంగా రంగన్న శ్రీనివాసులు, రంగన్న గోపాల్, చలపతి, డీలర్ బాబు, మహేంద్ర, సూరి, పూజారి ఈశ్వరయ్య, పాత్రికేయులు మహేష్ యాదవ్, జాకీర్ హుస్సేన్, వాసుదేవ్, మురళి, బాబా, రఘు, శ్రీనివాసులు, జగదీష్, సాయి, మనోహర్ తదితరులు వందలాదిమంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ల పంపిణీ

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** తేదేపా వ్యవస్థాపకులు,మాజి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఘన నివాళు లర్పించి, ఇందులో భాగంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. తేదేపా నాయకులు, ఎన్టీఆర్ వర్ధంతిని



ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సిద్దలింగప్ప, హిందుపురం పార్లమెంటు తేదేపా కార్యదర్శి నీరుగంటి చంద్ర, రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, తొగటవీర క్షత్రీయ సంఘం అద్యక్షులు సిసి హరి, మాజి ఎంపిపి వెంకటేషులు, మండల తేదేపా కార్యదర్శి సూర్యనారాయణ, పట్టణ అద్యక్షుడు వడ్డే సూరి, మాజి ఎంపిటిసి కిష్టప్ప, ఉపాద్యక్షులు ఆకుల రమణ, గోపాల్ , మహేంద్ర, ఆనంద్, బాబయ్య, రామంజి, నాగరాజు, ప్రభాకర్, సోము, ఆంజనేయులు, మురళి, రమేష్, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, మహిళా నాయకురాలు అనసూయమ్మ, రత్నమ్మ, రామాంజనమ్మ, శ్రీదేవి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

# ధర్మవరం కళాకారులకు అవార్డుల ప్రదానం



**ధర్మవరం మేజర్ న్యూస్:** హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో శుక్రవారం నృత్యమాల నాట్యకళా వెల్ఫేర్ అసోషియేషన్ వారు నిర్వహించిన సంక్రాంతి సం బరాల్లో ధర్మవరంకు చెందిన లలితా నాట్యకళానికేతన్ కళాకారులు కూచిపూడి నాట్యం సందర్శకులను అబ్బురపరిచారు. నాట్యగురువులు బాబుబాలాజీ, కమలబాలాజీ, 30 కళాకారులు కూచి పూడి నాట్యం ప్రదర్శించారు. ఇందులో 20 మందికి నాట్యమయూరి అవార్డులు, 8 మది స్వర్ణనంది అవార్డులు, హర్షశ్రీ, రామలాలిత్యలకు నాట్యరాజహంసఅవార్డులు దక్కాయి. వీరికి నిర్వాహకులు వీరేశాయాదవ్, ప్రముఖ విద్వాంసులు దైవజ్ఞశర్మ చేతులమీదుగా అవార్డులను ప్రదానం చేశారు. నాట్యగురువు బాబుబాలాజీకి బ్రహ్మ అవార్డును ఇచ్చి సత్కరించారు.

# ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి

**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వ విఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 29వ వర్ధం తి వేడుకలను ఘనంగా జరిపారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు



వేసి నివాళులు అర్పించి స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాధవ నాయుడు, పి చంద్రమౌళి, వెంకట్రాంరెడ్డి, అశ్వత్ నారాయణ, ఎస్ అక్బర్, వాల్మీకి చంద్రశేఖర్, డీలర్ సిద్ధన్న, చెన్నకేశవులు, చంద్రశేఖర్, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి వంట పాత్రల వితరణ

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శనివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మండ ల తొగటవీర క్షత్రీయ సంఘం అద్యక్షులు, మాస్టర్ వీవర్ సిసి హరిదాస్ జన్మదిన వేడుకలు జరిగా యి. ఈ సందర్భంగ సిసి హరిదాస్ తన జన్మదినం సందర్భంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో 15 వేల



రూయలు విలువ చేసే వంట పాత్రలు వితరణ చేశారు. ఈ పాత్రలను డాక్టర్ ఓంకార్, హిందుపురం పార్లమెంటు తేదేపా కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్, కన్వీనర్ సిద్దలింగప్ప, రాష్ట్ర వాల్మికి కార్పోరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, మాజి ఏంపిపి వెంకటేషులు, సోమందేపల్లి మండల తేదేపా కార్యదర్శి సుర్యనారాయణ, మాజి ఎంపిటిసి కిష్ట, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్, డిఆర్ సోము, మహిళా నాయకురాళ్ళ అనసూయమ్మ, రత్నమ్మ, రామాంజనమ్మ, శ్రీదేవి సమక్షంలో ఈ పాత్రలను అందజేశారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత: కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి మేజర్ న్యూస్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యతని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి మండలంలోని జగరాజుపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే శ్రీ సత్యసాయి జిల్లాను పరిశుభ్రమైన జిల్లాగా మొదటి స్థానంలో నిలపాలనే లక్ష్యంతో అధికారులు పని చేయాలని సూచించారు. ప్రతీ నెలా మూడో శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యాలయాలు, నివాసిత ప్రాంతాలు, గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, ఆసుపత్రులు, బస్టాండ్ లు, రైల్వేస్టేషన్లు, తదితర ప్రదేశాల్లో స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం ద్వారా శుభ్రపరచాలని, స్వర్ణ జిల్లాగా తీర్చిదిద్దాలని కోరారు. తడి చెత్త- పొడి చెత్తను వేరు చేసి ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ కార్యాలయం సిబ్బందికి అందజేయాలని కలెక్టర్ సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛ పరిసరాలను అందించే లక్ష్యంతో పని చేయాలన్నారు. ప్లాస్టిక్ ఉపయోగంపై ప్రతీ ఒక్కరికి అవగాహనా ఉండాలని, ప్లాస్టిక్ రహిత జిల్లాను నిర్మించే దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ తెలిపారు. ఒక్కో నెల ఒక్కో థీమ్‌తో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు కలెక్టర్ తెలిపారు. స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. వీధుల్లో చెత్తను వేయవద్దని కోరారు. మురుగు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసి, బ్లీచింగ్ చల్లాలని సిబ్బందిని ఆదేశించారు. జగరాజుపల్లి లోని బీసీ కాలనీ, ఎస్సీ ఎస్టీ కాలనీ నందు పారిశుధ్యం, కాలువలు, తాగునీటి పైపు లైన్లు తదితర అంశాలను జిల్లా కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. అనంతరం నరసింహమూర్తి కి చెందిన గోకులం సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సమంత, డ్వామా పీడీ విజయేంద్రప్రసాద్, పశుసంవర్ధక శాఖ జెడి శుభ దాస్, ఎంపీడీవో వెంకట కృష్ణారెడ్డి, తహసిల్దార్ అనుపమ, సర్పంచ్ లక్ష్మీ నరసింహ, ఉప సర్పంచ్ జనార్ధన్ లు పాల్గొన్నారు.

# ప్రశాంతి నిలయంలో వైభవంగా శ్రీనివాస కళ్యాణం



పుట్టపర్తి మేజర్ న్యూస్: ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే శ్రీ శ్రీనివాస కళ్యాణం వైభవంగా జరిగింది. శ్రీ సత్య సాయి ట్రస్ట్ సహకారంతో శనివారం ప్రశాంతి నిలయంలోని పూర్ణచంద్ర ఆడిటోరియంలో శ్రీనివాస కళ్యాణం నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన పండితులు పుట్టపర్తికి తరలివచ్చి శ్రీనివాస కళ్యాణం చేపట్టారు. శ్రీ సత్య సాయి ట్రస్ట్ ఆర్గనైజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. పూర్ణచంద్ర ఆడిటోరియంలో జరిగిన శ్రీనివాస కళ్యాణం ఉత్సవానికి తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి ఉత్సవ విగ్రహాలతో పాటు అవసరమైన సామాగ్రిని తీసుకువచ్చి కళ్యాణం నిర్వహించారు. శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం కు ప్రశాంతి నిలయంలోని భక్తులతో పాటు పుట్టపర్తి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం 10:30 గంటలకు ప్రారంభమైన కళ్యాణ మహోత్సవం మధ్యాహ్నం ఒకటిన్నరకు ముగిసింది. వేలాదిమంది భక్తుల సమక్షంలో కళ్యాణం నిర్వహించడంతో భక్తులు తన్మయం చెందారు. తిరుమలకు వెళ్లి చూడాల్సిన కళ్యాణాన్ని సత్యసాయి ట్రస్ట్ సహకారంతో ఇక్కడే చూడడం ఆనందంగా ఉందని పలువురు భక్తులు అభిప్రాయపడ్డారు. వేద పండితులతో పాటు తిరుపతి జిల్లా నుంచి పర్తియాత్ర కోసం భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేయడంతో ప్రశాంతి నిలయం కిటకిటలాడింది. సుదీర్ఘకాలం తర్వాత ప్రశాంతి నిలయంలో శ్రీ శ్రీనివాస కళ్యాణం జరగడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేశారు

## బాధ్యతగా పనిచేద్దాం..

### స్వచ్ఛతలో ముందంజలో నిలుపుదాం - ఎంపీడీవో దివాకర్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, కార్మికులు, ఉద్యోగులు ఇలా ప్రతి ఒక్కరు బాధ్యతగా విధులు నిర్వహించి... రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్' కార్యక్రమాలను విజయవంతంగా నిర్ణయించి గ్రామ పంచాయితీలను స్వచ్ఛతలో ముందంజలో నిలపాలని ఎంపీడీవో దివాకర్ సూచించారు. శనివారం పాపంపేట పంచాయితీలో నారాయణపురం పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్‌కుమర్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో దివాకర్, ఈవోఆర్డీ వెంకటనాయుడు, టిడిపి మండల నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టిడిపి రూరల్ మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ, నాయకులు రామాంజినేయులు, సచివాలయ ఉద్యోగులు, పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

## కక్కలపల్లి పంచాయితీలో స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివస్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలం కక్కలపల్లి పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్రా- స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని పంచాయితీ కార్యదర్శి యు. హిదయతుల్లా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీడీవో దివాకర్, ఈవోపీఆర్డీ వెంకటనాయుడులు హాజరై పంచాయితీ కార్మికులు, సచివాలయ ఉద్యోగులతో స్వచ్ఛ దివాస్- స్వచ్ఛ దివస్ పై ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పంచాయతీలో పలు చోట్ల పేరుకుపోయిన మురుగు, చెత్తను పంచాయితీ కార్మికులతో శుభ్రం చేయించారు. స్థానిక సచివాలయ కార్యాలయాన్ని, అవరణంలోనూ శుభ్రం చేశారు. ఎంపీడీవో దివాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛా దివాస్ కార్యక్రమాన్ని ప్రతి మూడవ శనివారం నిర్వహించాలని ఆదేశించిందని, ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని స్వచ్ఛ గ్రామ పంచాయితీ, స్వచ్ఛ మండలంగా తీర్చిదిద్ది మండల, జిల్లా, రాష్ట్రా స్థాయిలో ముందుండేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, పారిశుద్య కార్మికులు పాల్గొన్నారు.

## కారు ద్విచక్ర వాహనం ఢీ..ముగ్గురికి తీవ్ర గాయాలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** కారు, ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన అక్క చెల్లెలు అన్న తీవ్రంగా గాయపడిన సంఘటన గోరంట్ల మండలంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు గోరంట్ల మండలంలోని పులేరు గ్రామంలో గుడిసెలు వేసుకొని కాపురం ఉంటున్న సంచార జాతుల వారు మండలంలోని కరావులపల్లి వద్ద గుడిసెలు వేసుకొని మేకలు మేపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే మేకలు తరలించి తన ద్విచక్ర వాహనంలో పూలేరు గ్రామానికి వస్తుండగాకరావులపల్లి సమీపంలో పుట్టపర్తి గోరంట్ల రహదారిపై గోరంట్ల వైపు నుండి పుట్టపర్తి వైపు వెళ్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో శివమ్మ 10వ తరగతి విద్యార్థిని మరియు నాగమ్మ అంజి అను అక్క చెల్లెలు తమ్ముడు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే క్షతగాత్రులను గ్రామస్తులు సహాయంతో గోరంట్ల 108 వాహనంలో స్థానిక ప్రభుత్వాసుపత్రికి సిబ్బంది నాగేంద్ర పైలెట్ ఈశ్వర్ నాయక్ లు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో ఎన్టీఆర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి ఘనంగ జరిపారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు, నాయకులు మాట్లాడుతు తేదేపా వ్యవస్థాపకుడికీ ఇవే మా నివాళులు అని తెలియజేస్తూ, నేడు ప్రజలు సంతోషంగ ఉన్నారంటే కారణం తేదేపానే అన్నారు. నేటి కూటమి ప్రభుత్వంలో సియం చంద్రబాబు ఆధ్వర్యంలో ఏపి అభివృద్ధి బాటలో పయనిస్తోందని, స్థానిక మంత్రి సవితమ్మ చొరవతో పెనుకొండ అభివృద్ధి బాటలో నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సిద్దలింగప్ప, హిందుపురం పార్లమెంటు తేదేపా కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్, తొగటవీర క్షత్రీయ సంఘం అద్యక్షుడు సిసి హరి దాస్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, చల్లాపల్లి రామకృష్ణ, మండల తేదేపా కార్యదర్శి సూర్యనారాయణ, మాజి ఎంపిటిసి కిష్టప్ప, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్, పట్టణ అద్యక్షుడు వడ్డే సూరి, ఉపాధ్యక్షుడు ఆకుల రమణ, జనసేన రామాంజి, డిఆర్ సోము, డిలర్ తూముకుంట బాలు, బోగ్గ మోహన, మద్దిలేటి, గోపాల్, మహేంద్ర తదితరులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

## వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** దివంగత మాజీ ముఖ్యమంత్రి, సీనినటుడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి పురస్కరించుకొని అనంత ఘంటసాల ఆరాధన సమితి ఆధ్వర్యంలో కమలానగర్ లోని వృద్ధాశ్రమంలో మహిళా వృద్ధులకు బ్రెడ్లు, పండ్లు దోమల నివారణ మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎస్కెయు మాజీ రిజిస్ట్రార్ ఆచార్య సుధాకర్ బాబు, సమితి గౌరవఅధ్యక్షులు పాలసముద్రంనాగరాజు , అధ్యక్షులు జి.వి. రామయ్య , ఇంజనీరు సుధాకర్, నందమూరి అభిమానులు మాట్లాడుతూ సమాజమే దేవాలయం -ప్రజలే దేవుళ్ళు అన్న నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకొని వృద్ధులకు చేయూత అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ప్రజాసంక్షేమాన్ని తన ఊపిరిగా భావించిన యుగపురుషుడు ఎన్టీఆర్ సేవాతత్పరత చరిత్ర పుటల్లో చిరస్మరనీయంగా నిలిచిపోతుందని, ఆయన ఆశయాలను ప్రతి పౌరుడు ఆచరణ లోకి తీసుకురావాలని ఆచార్య సుధాకర్ బాబు సమితి సభ్యులు తెలిపారు. ఆశ్రమం నిర్వాహకుడు బాషా తదితతులు పాల్గొన్నారు.

## సబ్సిడి రుణాల ధరఖాస్తు గడువు ముగిసిందని లబ్ధిదారులు ఆందోళన వద్దు

**- ఓబీఎంఎంఎస్ వైట్ సైట్ ఒపెన్ కాగానే తెలియజేస్తాం**

**- జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** సబ్సిడి రుణాల కోసం ధరఖాస్తు చేసుకునేందుకు జిల్లాలోని బీసీ, బీసీ, కాపు కులాలకు చెందిన అర్హులైన యువతి, యువకులు ఓబీఎంఎంఎస్ వైబ్‌సైట్ పనిచేయలేదని, గడువు ముగిసిందని ఎలాంటి ఆందోళన చెందవని జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 08 నుండి 16 వరకు ఓబీఎంఎంఎస్ ద్వారా ధరఖాస్తు చేసుకోనుటకు అవకాశం కల్పించగా సాంకేతిక కారణాలతో ఓబీఎంఎంఎస్ వెబ్ సైట్ ఒపెన్ కాలేదని, లబ్ధిదారులు ఎలాంటి ఆందోళన వద్దని ఓబీఎంఎంఎస్ సైట్ ఒపెన్ కాగానే మరలా పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తామని ఈడి సుబ్రమణ్యం తెలిపారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని మొదలెడదాం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి ఐఏఎస్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ లో భాగంగా ఉరవకొండ నియోజకవర్గంలో లత్తవరం గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం శుభ్రమైన శ్రీకారంతో మొదలెడదామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి ఐఏఎస్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారాన్ని స్వచ్ఛ్ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ గా పాటించడంలో భాగంగా మూడవ శనివారం ఉరవకొండ నియోజకవర్గంలోని లత్తవరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, అదేవిధంగా అనంతపురం జిల్లాలో గతంలో జిల్లా కలెక్టర్ పర్యటించని గ్రామాలకు ఎంపిక చేసుకొని ఆ గ్రామానికి వెళ్లి అక్కడ సమస్యలను, అనేక అవసరాలను గుర్తించి పరిష్కరించే విధంగా ప్రణాళికలు తయారు చేసుకుని, ఆ గ్రామాలలో పర్యటించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లాలోని అధికారులు జిల్లా స్థాయి, మండల స్థాయిలకే పరిమితం కాకుండా గ్రామాలలో పర్యటించే విధంగా చేయడం జరుగుతున్నదని తెలిపారు. అదే విధంగా నిన్న మంత్రివర్గ సమావేశం ఉన్నందున ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని, వారి తరపున ఈ నియోజకవర్గంలో కార్యక్రమం పెట్టుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా మీ ఇంటిలో రెండు రకాల చెత్తబుట్టలు ఉండాలని, తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేయాలని, ఇది తప్పనిసరిగా పాటించాలని, మీరు అలా చేసిన తర్వాత ఎస్ డబ్ల్యూ పిసి ద్వారా మీ చెత్తను సేకరించి, దానిని ఎరువుగా తయారు చేసుకుని దానిని కేజీకి రూ.10 ఇవ్వడం జరుగుతుందని, దానిని మీరు తీసుకొని మన చెట్లకు, తోటలకు, పంట పొలాలకు వేసుకుంటే చెట్లు సమృద్ధిగా పెరుగుతాయని, ఆర్గానిక్ పంటలు పండించే విధంగా తయారు కావాలని తెలిపారు. అలాంటి కార్యక్రమానికి ఈరోజు శుభ్రమైన శ్రీకారం చుట్టడం జరిగిందని, ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో జరగాలని రాబోయే రోజుల్లో ఇంకా ఇలాంటి కార్యక్రమాలు జరిపేందుకు అన్ని విధాల కృషి చేస్తామని తెలిపారు. లత్తవరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న సచివాలయ భవనాన్ని తనిఖీ చేసి 15 రోజుల లోపల పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా లత్తవరం గ్రామంలో వ్యక్తిగత ఇంకుడు గుంతను పరిశీలించి వాటి ఉపయోగాల గురించి ప్రజలతో మాట్లాడారు. లత్తవరం నందుగల చెత్త నుండి ఎరువులు తయారు చేసే కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చిన్న ముష్టూరు నుండి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వరకు రూ.10లక్షలతో నిర్మించబడిన సిసి రోడ్లను ప్రారంభించారు. నిర్మాణంలో ఉన్న గ్రామ సచివాలయం వద్ద రూఫ్ రెయిన్ వాటర్ హెర్వెస్టింగ్ ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ చేశారు. లత్తవరం గ్రామంలోని నిర్మాణంలో ఉన్న పలు ఇంకుడు గుంతలను పరిశీలించారు. శ్రీదేవి భర్త నాగరాజు ఇంటి ఆవరణంలోని ఇంకుడు గుంతకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో రామచంద్రారెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిపిఓ నాగరాజునాయుడు, ఎమ్మార్వో మహబూబ్ బాషా, ఎంపీడీవో రవి ప్రసాద్, ఐసిడిఎస్ అధికారులు, ఈఓఆర్డి సతీష్ కుమార్, ఉరవకొండ ఈవో గౌస్ సాహెబ్, ఏపీవో విమల, సర్పంచ్ లలిత, తదితరులు పాల్గొన్నారు.

## ఆమిద్యాలలో
# స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రతకు పటిష్ట చర్యలు చేపడతామని, ఆమిద్యాల పంచాయతీని చెత్త కుప్పలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతామని పంచాయతీ కార్యదర్శి కె. మహబూబ్ బాషా తెలిపారు. మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో పంచాయతీ కార్యదర్శి కె. మహబూబ్ బాషా స్వచ్ఛ ఆంధ్ర , స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామ సచివాలయం వద్ద మానవ హారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించారు. పంచాయతీ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. స్వచ్ఛత ప్రాధాన్యతపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి, కార్యక్రమంలో అందరినీ భాగస్వామ్యం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో పెన్నోబులేష్, సచివాలయ సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరికృష్ణ, గ్రామ సర్వేయర్ భాస్కర్, వెల్ఫేర్ అసిస్టెంట్ నాగవేణి, డిజిటల్ అసిస్టెంట్ భార్గవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల గుండెల్లో దివంగత ఎన్టీఆర్ చిరస్మరణీయులు

**బిజెపి నాయకురాలు, ఎన్టీఆర్ అభిమాని దగ్గుబాటి సౌభాగ్య**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయంగా భావించి, బడుగు బలహీన వర్గాల బాగు కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయులని బిజెపి నాయకురాలు, ఎన్టీఆర్ అభిమాని దగ్గుపాటి సౌభాగ్య తెలిపారు. శనివారం దివంగత ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలను దగ్గుబాటి సౌభాగ్య ఎన్టీఆర్ అభిమానులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ప్రధాన జాతీయ రహదారి వద్ద ఉన్న మహనీయుని వర్ధంతిని పురస్కరించుకొని దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన తీసుకున్న నిర్ణయాలు సామాన్య ప్రజల జీవితాలను మార్చివేశాయని గుర్తు చేశారు. నిరుపేదలకు కూడు, గుడ్డ, నీడ అందించడమే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని పేర్కొన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, రైతు బజార్, జనతా వస్త్రాలు, గృహ నిర్మాణం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు దిగ్విజయంగా అమలు చేశారని, ప్రజా పాలన అంటే ఏమిటో అందరికీ తెలియజేశారని కొనియాడారు. సినీ ప్రపంచంలో లవకుశ, శ్రీకృష్ణ వంటి చిత్రాలలో దేవత పాత్రలతో నటించి తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేశారన్నారు. ఇటు రాజకీయ రంగంలో, అటు శని రంగంలో ఆయన పేరు అజరామరంగా నిలిచిపోయిందని కొనియాడారు. దివంగత ఎన్టీఆర్ ఆశయాలను పూర్తిగా తీసుకొని పాలకులు పాలన సాగించాలని ఈ సందర్భంగా దగ్గుపాటి సౌభాగ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దగ్గుపాటి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా నందమూరి వర్ధంతి



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** నటసార్వభౌడు ఉమ్మడి రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీరామారావు 29వ వర్ధంతి వేడుకలను శనివారం కుందుర్పి మండల వ్యాప్తంగా కన్నుల పండువగా నిర్వహించారు. మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక ఎరిస్వామికట్టు వద్ద ఏర్పాటు చేసిన వర్ధంతి వేడుకల్లో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మంద్లి చెరువు కమిటీ చైర్మన్ రామ్మూర్తినాయుడు, సీనియర్ నాయకులు పెద్ద నరసింహప్ప, మల్లికార్జున, బసప్ప, వైబి ఓబయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి కాలంలోనే రాష్ట్ర పేద ప్రజల ఆకలి పరిస్థితుల దృష్టి రెండు రూపాయల కిలో బియ్యంతో పాటు పేదలకు అవసరమైన అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలుకు అందించిన ఎన్టీఆర్ సేవలు కొనియాడారు. ఎన్టీఆర్ అమరహై, జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేస్తూ జరుపుకున్న ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు ఎస్వీజీ బోర్వెల్ అధినేత లక్ష్మణమూర్తి, నాగేంద్ర, హనుమంతరాయుడు వందలాది మంది టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీరశైవ స్మశాన వాటికలో
# మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని వీరశైవుల స్మశాన వాటిక సరైన సదుపాయాలు లేకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు నెలకొన్నాయని, అక్కడ మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని వీరశైవ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాటిల్ నాగన్న గౌడ్, పాటిల్ నిరంజన్ గౌడ్ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ను కోరారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ లో భాగంగా ఉరవకొండ తహశీల్దార్ కార్యాలయానికి విచ్చేసిన కలెక్టర్ వినోద్ కుమార్ ను వీరశైవ సంఘం ప్రతినిధులు దుశ్యాలువ తో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అందరిని కన్నడలో పలకరించి, ప్రజల వద్ద నుంచి వినతులు స్వీకరించారు వీరశైవ సంఘం ప్రతినిధులు స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుద్రభూమిలో కంప చెట్లను తొలగించి, పహరి గోడ నిర్మాణం, వాటర్ సిస్టం ట్యాంక్, విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ సంబంధిత వినతి పత్రాన్ని కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సంఘం ప్రతినిధులు కోశాధికారి దేశాయి వీరేష్, రిటైర్డ్ ఆర్డిటి ఉద్యోగి మల్లికార్జున, మోపిడి చంద్రమౌళి, దేశాయ్ సురేష్, దేశాయ్ మహేష్, మేటి రవి, మేటి నాగరాజు, దేశాయ్ బండేష్, దేశాయి ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ చైర్మన్
# ప్రత్యేక చొరవతో దేవాలయంలో మెడికల్ క్యాంప్



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లేపాక్షి ఆలయానికి దేశ విదేశాల నుండే కాకుండా దేశ నలుమూలల నుండి కూడా భక్తులు వస్తుండడంతో భక్తులు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానంద స్వామి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రతి శని, ఆదివారాలలో రద్దీ ఎక్కువగా ఉన్న రోజులలో ఆలయ ప్రాంగణంలోనే మెడికల్ క్యాంపును నిర్వహించేటట్లు ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అనుకోని అనారోగ్య సమస్య వస్తే వెంటనే స్పందించడానికి ఎంతో సులువుగా ఉంటుందని తెలియజేశారు. కావున ఆలయానికి విచ్చేసిన భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ కమిటీ చైర్మన్ రమానందస్వామి కోరారు. ప్రత్యేక మెడికల్ క్యాంపు ఉండడం వల్ల ఆలయానికి విచ్చేసిన భక్తులు సంతోషాన్ని వెలిబుచ్చారు.

# గ్రామ దేవత ఊరుదేవర సంతోషంగా జరుపుకోండి

**కూడేరు సిఐ రాజు సూచన**



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల ముద్దలాపురం గ్రామం నందు గ్రామ దేవత ఊరు దేవర సంతోషంగా జరుపుకోవాలని కూడేరు సిఐ రాజు శనివారం ముద్దులాపురం గ్రామాన్ని సందర్శించి ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ముద్దలాపురం గ్రామం నందు దేవర ఉన్నందున ముందస్తు చర్యల్లో భాగంగా ముద్దలాపురం గ్రామంలో సందర్శించి అక్కడి ప్రజలతో దేవర సందర్భంగా పాటించవలసిన నియమ నిబంధనలను తెలియపరచి దేవర జరుగు ప్రదేశమును సందర్శించడం జరిగిందని తెలిపారు.



## బీసీ వెల్ఫేర్ డిడి నిర్మల జ్యోతి అవినీతి పై విజిలెన్స్ విచారణ చేపట్టాలి

**అంబేద్కర్ విగ్రహం ఎదుట విద్యార్థి సంఘాల ఆందోళన**

**పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర**

**కదిరి , మేజర్ న్యూస్:** సత్య సాయి జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి నిర్మల జ్యోతి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని, విజిలెన్స్ విచారణ చేపట్టి సస్పెండ్ చేయాలని ఏఐఎస్బి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపిరెడ్డి పల్లి పృథ్వీ , పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర, ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతలయ్య డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యార్థి నాయకులు మీడియాతో మాట్లాడుతూ సత్య సాయి జిల్లా లోని సంక్షేమ వసతి గృహాల్లో విధులు నిర్వహిస్తున్న వార్డెన్ ల నుంచి అక్రమంగా వసూళ్లకు పాల్పడుతోందని ఆరోపించారు. వారిపై ఇప్పటికే పత్రికల్లో వచ్చిందని, పక్కా ఆధారాలు, ఫోన్ పే ట్రాన్సాక్షన్స్ చూపుతున్న సత్య సాయి జిల్లా కలెక్టర్, మంత్రి సవితమ్మ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ సొంత జిల్లాలోనే బీసీ సంక్షేమ అధికారిని లక్షలాది రూపాయల అవినీతికి పాల్పడుతుంటే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. బీసీ వెల్ఫేర్ డిడి నిర్మల జ్యోతిపై తక్షణమే విజిలెన్స్ ఎంక్వయిరీ వేయాలని డిమాండ్ చేశారు. కాలయాపన చేయకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న డిడి నిర్మల జ్యోతి పై సస్పెన్షన్ వేటు వేయాలని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకునే వరకు ఆందోళనలో దశలవారీగా కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ,మారుతి,మురళి,మనోజ్, చైతన్య,తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**నల్లచెరువు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటి దిన్నే శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స ఉదయం నుంచి ఆలయ శుద్ధి, ప్రత్యేక అలంకరణ, అభిషేకాలు, అర్చనలు, లతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యం సమర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తాదులు విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని మొక్కు బడులు చెల్లించి, తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. భక్తాదులకు ఆలయ ఈవో రవీంద్ర ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాత లు ఆలయ అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమానికి విరాళాలు అందజేశారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ





**శింగనమల,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్" కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని శింగనమల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద "స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్" కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్" కార్యక్రమంను నిర్వహిస్తుందని చెత్త కుప్పలు లేని సమాజం కోసం అందరమూ కృషి చేయాలన్నారు. పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. ముఖ్యంగా ప్రతి కుటుంబానికి వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండాలని సూచించారు."స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్" సాధనలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు.

# బీసీ జనాభా ఎంత, ఎమ్మెల్యేలు ఎంతమంది?

### సర్కారులను నిలదీసిన బీఎస్పీ ఏపీ కోఆర్డినేటర్ జే పూర్ణచచంద్ర రావు

**పెరియార్ చెప్పినట్టు, ఆత్మగౌరవం లేని స్వాతంత్ర్యం స్వాతంత్ర్యమే కాదు, రాజకీయ స్వేచ్ఛ కన్నా గౌరవం మరింత ముఖ్యం**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** శనివారం, అనంతపురంలో బహుజన సమాజ్ పార్టీ మరియు బీసీ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సమగ్ర కులగణన డిమాండ్ పై "మేమెంతో – మాకంత" అనే నినాదంతో జరిగిన మహాధర్నాలో కులగణన పట్ల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా బీసీ నేతలు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ ఏపీ కోఆర్డినేటర్ మరియు రిటైర్డ్ డీజీపీ డా జుజ్జవరపు పూర్ణచంద్రరావు ఇలా అన్నారు: "తమిళనాడు నుండి ఆంధ్ర విభజన తర్వాత ఆంధ్ర తీవ్రంగా నష్టపోయింది కేవలం పెరియార్ మార్క్ బీసీ రాజకీయ వారసత్వం ఇక్కడ లేకపోవడమే వలన. నేడు దాని పర్యవసానాలు, రెడ్డి, కమ్మ సర్కారులు చేతిలో రాష్ట్రం కేవలం కులరాజకీయంతో నాశనం అయిపోయి, అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి రెండిటికీ దూరం ఐంది. అదే తమిళనాడు బీసీల పాలనలో సంక్షేమం, అభివృద్ధి, సమన్యాయంతో దూసుకుపోతోంది. నాడు పెరియార్ చెప్పినట్టు రాజకీయ ప్రాధాన్యం కంటే కూడా స్వాభిమానం, గౌరవం ముఖ్యం. అది బీసీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు కులాంధ్ర ప్రదేశ్ లో ఉందా అని నేడు ప్రశ్నిస్తున్నాము.

అంబేద్కర్ సూత్రం ప్రకారం అందరి ఓటు సమానమే అయినా, బీసీలకు వారి ఓటుకు మాత్రం ఎటువంటి రాజకీయ విలువ లేకుండా, ఓట్లు మీవి, సీట్లు మావి తరహాలో రాజకీయాలు రెడ్లు, కమ్మల చేతుల్లో ఇరుక్కుపోయాయి. ఒకప్పుడు రెడ్డి మంత్రి ఐతే ఒక ఎస్సీ డిప్యూటీ సీఎం మాట్లాడలేని పరిస్థితులు, కనీసం పక్కన కూర్చోడానికి లేకుండా చేశారన్న విషయాలు మనకు కొత్తేమీ కావు. ఇలా కేవలం బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారు. దేశం మొత్తం మీద కులమే శాసిస్తోంది. ఎక్కడైనా కుల రాజకీయమే. ఈ పరిస్థితుల్లో మనం ఎంతమందిమో మనకు తెలియాలి, అప్పుడు మన హక్కులు, ప్రాతినిధ్యం, నిధులు, నియామకాలు ఎంత అందివచ్చాయో, ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తుంది. దీనికి కేవలం కులగణన మాత్రమే పరిష్కారం. సమగ్ర కులగణన మరి ఎందుకు ప్రభుత్వం చేపట్టదు? ఎందుకంటే వీరికి మన బలం ఎంతో ప్రపంచానికి తెలియడం ఇష్టం లేదు. హనుమంతునికి తన బలం ఎవరైనా పొగిడి గుర్తి చేస్తేగానీ తెలియనట్టే, మన బీసీలం, మనకు మన బలం తెలియట్లేదు. అందుకే ఇటువంటి పోరాటాలకు మరింతగా యువత, నేతలు, అన్ని వర్గాల బీసీ ప్రజలు కదలి రావాలి. అప్పుడే మనకు నిలదీసే ధైర్యం, బలం వస్తుంది."

"అన్ని పార్టీల్లో ఉన్న బీసీ లీడర్లులు, తెదేపా కానీ, వైసీపీ గానీ, బయటకు రావాలి, మీ మీ పార్టీలకు కూడా తెలియాలి. అధికారం మీదగ్గరే పెట్టుకోండి. ఈ రోజున 29 ఎస్సీ ఎమ్మెల్యేలు , 7 ఎస్టీలు, 40 మంది బీసీలు ఉన్నారు. ఈ సంఖ్య వందకు చేరితే అప్పుడు కలిసికట్టుగా బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేయటం జరుగుతుంది. కేవలం బీసీ ఎమ్మెల్యేల సంఖ్య పెరిగితేనే సమాజంలో ఎస్సీలు, ఎస్టీల కోసం పోరాడే గొంతులు పెరుగుతాయి, బలం పెరుగుతుంది. బీసీ ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రధాన పార్టీలు నిలబెట్టలేకపోతే ఇతర బీసీ అభ్యర్థులను గెలిపించుకుంటామని బీసీలు గట్టిగా ఈ పార్టీలకు గుణపాఠం చెప్పాలి. అప్పుడు కానీ ఈ పార్టీలోని బీసీ నాయకులు కళ్ళు తెరవరు.

ఈ మహాధర్నాలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బి పరంజ్యోతి, రాష్ట్ర బీసీ సమన్వయ కమిటీ చైర్మన్ అంగడాల పూర్ణచంద్ర రావు, ఇతర బీఎస్పీ మరియు బీసీ సంఘాల నేతలు ప్రసంగించి, కులగణన డిమాండ్ పై తమ పోరాటం తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

**తల్లికి వందనం ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలి**

**పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలి**

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతుల కరపత్రాలు విడుదల**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు ఈ నెల 24, 25, 26వ తేదీలలో ఏలూరు జిల్లా నూజివీడులో నిర్వహించడం జరుగుతుండటంతో ఈ శిక్షణా తరగతులకు సంబంధించిన కరపత్రాలను శనివారం బిటి పకీరప్ప భవనం నందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శి కోశాధికారి వినోద్ కుమార్, వెంకట్ నాయక్, అఖిల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపైన ఈ రాజకీయ శిక్షణ తరగతులలో విద్యార్థులను సైదాంతికంగా తయారు చేసేందుకు ఈ రాజకీయ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని పేర్కొన్నారు. విద్యను పూర్తిగా కాషాయకరణ చేసే పద్ధతుల్లో బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని దేశ స్వతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుల చరిత్రను తీసివేసి, బ్రిటిష్ వారికి తత్తుగా పనిచేసిన వారి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడానికి ఏఐఎస్ఎఫ్ ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేస్తుందన్నారు మేము అధికారంలోకి వస్తే విద్యార్థులు కవి చేస్తా మీవి చేస్తామని కళ్ళు బుల్లి మాటలు చెప్పి గద్దెనెక్కి ఎనిమిది నెలలు గడుస్తున్నా విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని మండిపడ్డారు. ఈ విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులలో సుదీర్ఘంగా మూడు రోజులపాటు చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ శిక్షణ తరగతులకు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రోహిత్, శివమణి, పట్టణ కార్యదర్శి సమీర్, వినోద్, పట్టణ నాయకులు లక్ష్మణ్, రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిపై అవగాహన ఎంతో అవసరం




**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** ప్రజలకు కుష్టు వ్యాధిపై వైద్యాధికారులు లేదని శ్రీ సత్య సాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఫిరోజ్ బేగం పేర్కొన్నారు. శనివారం శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రములో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యములో కుష్ఠు వ్యాధి నిర్ధారణ సర్వే కార్యక్రమములో భాగంగా ప్రాధమిక ఆరోగ్య కేంద్రము పుట్టపర్తి నుండి పురవీధులలొ ర్యాలీ ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా గణేష్ కూడలిలో మానవహారము ఏర్పాటు చేశారు. ఈ ర్యాలీని ఉద్దేశించి జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో కుష్టు వ్యాధిపై ఉన్న అపోహల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, కుష్ఠు వ్యాధి సోకిన ప్రతి వ్యక్తిని గుర్తించి చికిత్సలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా డాక్టర్ తిప్పయ్య జిల్లా లెప్రసి, ఎయిడ్స్ , టీబీ ఆఫీసర్ మాట్లాడుతూ జిల్లాలో దాగి ఉన్న కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో జనవరి 20వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు 14 రోజుల పాటు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రతి ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టాలన్నారు. సర్వేలో కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వైద్య సౌకర్యాలు అందించాలన్నారు, కుష్టు వ్యాధి లక్షణాలు – తెల్లని రాగి రంగులో గల స్పర్శ లేని మచ్చలు, కాళ్లు చేతులు తిమ్మిర్లు పట్టడం ఉంటే దగ్గర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించండి, కుష్టు వ్యాధి లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య సేవలు అందిస్తే ఆరు మాసాలలో పూర్తిగా నయమవుతుందన్నారు. జిల్లాలోని ప్రతి వ్యక్తి కి కుష్ఠు వ్యాధి పరీక్షలు చేయాలని ఆయన అధికారులు ను ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించే కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.

జిల్లా ఎన్సిడిసిడి ఆర్ బి కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ నివేదిత మాట్లాడుచు జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పిల్లలకు వైద్య పరీక్షలు చేయాలన్నారు. అలాగే సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుట్టపర్తి నందు స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించడమైనది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుట్టపర్తి, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యనుములపల్లి వైద్యాధికారులు జోత్స్న , మునిచంద్రిక డాక్టర్ భవ్య , సిహెచ్ఓ నగేష్ డిపిఎమ్ఓ లు రెడ్డి కుమార్ రెడ్డి , వెంకటరమణలు ఎంఎల్ హెచ్పి లు,ఆరోగ్య కార్యకర్తలు ఆశాలు పాల్గొన్నారు.

# స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయ సాధనకై ముందడుగు వేద్దాం





## - టీడీపీతోనే పేదల అభివృద్ధి

### -ఎన్టీఆర్ వర్ధంతి సభలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ

### ఉచిత రక్తదాన శిబిరంలో 730 మంది రక్తదానం

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పేదల అభ్యున్నతే ధ్యేయంగా, కాంగ్రెస్ పార్టీ అరాచకాలకు చరమ గీతం పాడి, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీకి చాటేందుకు టీడీపీని స్థాపించి, కేవలం 9 నెలల కాలంలో రాష్ట్రంలో అధికారం చేపట్టి, తెలుగువాడి సత్తాను దేశవ్యాప్తంగా చాటిన మహెూన్నత వ్యక్తి, యుగపురుషుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆశయ సాధన కోసం ప్రతి టీడీపీ కార్యకర్త కృషి చేయాలని ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతిని పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ టీడీపీ అధ్యక్షులు పసుపులేటి రాజు, పొరాకు పురుషోత్తం, నల్లపూల వెంకటేశులు, టంకశాల హనుమంతు లతో కలిసి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు శాంతినగర్ లోని ఎన్టీఆర్ సర్కిల్ లో వున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావం నాటికి 35 ఏళ్లుగా కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో వున్న కాంగ్రెస్ పాలన అవినీతి, ఆక్రమాలు, అరాచకాలు పెచ్చుమీరడంతోపాటు, తెలుగు ప్రజలకు గుర్తింపు లేకుండా పోయించన్నారు. అడుగడుగునా అవమానించబడుతున్న తెలుగువారి ఆత్మగౌరవాన్ని దేశానికి చాటడంతో పాటు, కాంగ్రెస్ ఆరాచకాలకు చరమ గీతం పాడాలని ఎన్టీఆర్ నిశ్చయించుకుని, పార్టీని స్థాపించాడన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు, బలహీన వర్గాలకు రాజకీయాల్లో తగిన ప్రాధాన్యత లబించిందన్నారు. ఆయన పేదలకు కూడు, గూడు, గుడ్డ అందించి ఆదుకున్న మహామనిషి అన్నారు. పురుషులతో పాటు మహిళలుకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి మహిళల అభ్యున్నతి కోసం పాటుపడి, మహిళల్లో అన్నగా పేరు తెచ్చుకున్నాడన్నారు. చలన చిత్ర రంగంలోనే కాక రాజకీయాల్లో కూడా ఎన్టీఆర్ ఓ సంచలనం అన్నారు. ఆ మహానాయకుడి ఆశయాల మేరకే ప్రస్తుత పార్టీ నేత చంద్రబాబు సమర్థనాయకుడిగా పాలన సాగిస్తున్నాడన్నారు. నిరంతరం పేదల సంక్షేమంకోసం పాటు పడుతున్నాడన్నారు. టీడీపీ జాతీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నాయకత్వంలో ఇటీవల టీడీపీ కోటి సభ్యత్వ నమోదు పూర్తి చేయడం ఓ చారిత్రాత్మకమన్నారు. పేదల కోసం పుట్టిన ఈ పార్టీ పది కాలాల పాటు నిలవడం కోసం ప్రతి కార్యకర్త ఎన్టీఆర్ సిద్ధాంతాలతో ముందుకెళ్లాలన్నారు. ఎన్టీఆర్ అమర్ రహే, జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలుచేశారు.

**రక్తదానం కార్యక్రమానికి విశేష స్పందన:**

స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్థానిక సీతారామాంజినేయ కళ్యాణ మండపంలో శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. 500 మందితో రక్తసేకరణ లక్ష్యంగా శిబిరం ఏర్పాటు చేస్తే ఏకంగా 730 మంది దాతలు స్వయంగా రక్తదానం చేయడం చర్చనీయాంశంగా మారింది. రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలు రక్షింపబడతాయనే విశ్వాసంతో పట్టణం నుండే కాకుండా. గ్రామీణ ప్రాంతాల నుండి యువత ఉత్సాహంతో తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**ఏడేళ్లలో 2770 మంది రక్తదానం:**

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన రక్తదానం తో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు రాయదుర్గంలో చరిత్ర సృష్టించారు. గడిచిన పదేళ్లలో 7 సార్లు రక్తదాన శిబిరాలు నిర్వహించగా 2,770 మంది దాతల నుండి రక్తాన్ని సేకరించి ఎన్టీఆర్ ట్రస్ట్ కు ఇవ్వడంతో పాటు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వేలాది మందికి సేకరించిన రక్తం ద్వారా ఆదుకున్నారు. ఇదంతా టీడీపీ అభిమానులు, శ్రేణులు, నేతలు, శ్రేయోభిలాషుల సహాయ సహకారాలతో దిగ్విజయంగా కొనసాగినట్లు ఆయన తెలిపారు. 2016 లో ప్రథమంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో 320 మంది, 2017లో 180 మంది ,2018 లో 370 , 2019లో 400 మంది, 2021లో 417 మంది , 2022 లో 353 మంది రక్తదానం చేసినట్లు ఆయన వెల్లడించారు. 2025లో ఏకంగా 730మంది రక్తదానం చేయడం అభినందనీయమని ఆయన కొనియాడారు. అనంతరం రక్తదానం చేసిన దాతలకు పండ్లు, సర్టిఫికెట్లు ఇచ్చి ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో యువనాయకుడు కాలవ భరత్, టీడీపీ పట్టణ అధ్యక్షులు పసుపులేటి నాగరాజు, మున్సిపల్ మాజీ వైస్ చేర్మెన్ నల్లపూల వెంకటేశులు, కౌన్సిలర్లు ప్రశాంతి, జ్యోతి, నాయకులు టంకశాల హనుమంతు, పొరాకు పురుషోత్తం, బండి చిన్న, గిరిమల్లప్ప, పొరాకు ధనార్జున, గొడిశలపల్లి హనుమంత రెడ్డి, ఎంపీటీసీ మురడి గంగాధర, ఎమ్మార్ఎఫ్ హనుమంతు, జిలాన్, తిప్పయ్య, కొండాపురం శ్రీనివాసులు, టీడీపీ నాయకులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలుగువారి కీర్తి ప్రపంచవ్యాప్తం చేసిన మహా మనిషి నందమూరి తారక రామారావు.

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** తెలుగు వారి కీర్తి పథకాన్ని ప్రపంచ వ్యాప్తంగా సగర్వంగా నిలిపి న మహా మనిషి విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు ఎన్టీఆర్ అని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆమె శనివారం పుట్టపర్తి లోని తన క్యాంపు కార్యాలయంలో ఎన్టీ రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కార్యాలయం ముందు తెలుగుదేశం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు మరణం లేని మహారాజుగా వెలుగొందుతున్నారని బడుగు బల హీన వర్గాలకు అండగా నిలిచిన ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు గారని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత కూడు గూడు గుడ్డ అనే నినాదంతో పేదలకు పక్కా గృహాలు, రెండు రూపాయలకే కిలో బియ్యం, చీర దోవతి కార్యక్రమాలను తీసుకొచ్చిన ఘనత ఆయనదేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సామకోటి ఆది నారాయణ,మండల కన్వీనర్లు రామాంజనేయులు, విజయ్, శ్రీరామ్ నాయక్, శ్రీరామ్ రెడ్డి, తెలుగు యువత జయప్రకాష్, పుల్లప్ప, బేకరీ నాయుడు, ముమ్మినేని వెంకటరాముడు, సుబ్రహ్మణ్యం, చింత దామోదర్, నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు



**తనకల్లు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు శనివారంమండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కన్వీనర్ రెడ్డిశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న ఏకైక నినాదంతో పార్టీని స్థాపించి తొమ్మిది నెలలోనే అధికారంలోకి తీసుకు రావడం జరిగిందన్నారు. జనతా వస్త్రాలు, రెండు రూపాయలకే కిలో బియ్యం, మహిళలకు ఆస్తిలో వాటా తదితర చిరస్మరణీయ పథకాలను ఆయన అమలు చేశారని, తెలుగు జాతి గర్వించదగ్గ మహానేత ఎన్టీఆర్ అంటూ కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు తెలుగుదేశం పార్టీ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మహిళా కన్వీనర్ తోట సరోజమ్మ, సీనియర్ నాయకులు బాగేపల్లి చలపతి, మాజీ కన్వీనర్ రాజారెడ్డి , మాజీ ఎంపిటిసి బాలప్ప, రెడ్డప్ప రెడ్డి, దుగినేపల్లి శ్రీధర్ రెడ్డి, ఉత్తన్న నాయక్, లచ్చప్ప, దేగానిపల్లి శంకర్ నాయుడు, మస్తాన్, మండ్లిపల్లి ఓబులేసు, రామకృష్ణ, చంద్రప్ప, చిన్నప్ప, బోడెన్నయప్ప, బోడెన్న , రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్న వైస్సార్సీపీ నియోజక వర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప.

### - జిల్లా వైస్సార్సీపీ ఎస్సి సెల్ అధ్యక్షులు నరసింహామూర్తి.



**మడకశిర, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హరేస ముద్రం గ్రామంలో ఉన్న దళిత కాలనీను శనివారం వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప మరియు వైస్సార్సీపీ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు నరసింహామూర్తి పర్యటించారు.అందులో భాగంగా కాలనీ ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి ప్రజలకు ఒక్క సంక్షేమ పథకం ఇచ్చిన పాపాన పోలేదాలని కూటమి ప్రభుత్వం పై ప్రజలు అసహనం వ్యక్తం చేశారు . గత వైస్సార్సీపీ ప్రభుత్వ పాలనలో నవరత్నాల పథకాల ద్వారా రాష్ట్ర బడుగు బలహీన ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెంధారన్నారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సామాజిక న్యాయం గత వైసీపీ ప్రభుత్వం లోనే జరిగిందని దళిత కాలనీ ప్రజలు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ఐసి జాతీయకరణ లక్ష్యాలు కొనసాగించాలి

### ఎల్ఐసి ఉద్యోగుల సంఘం నాయకులు

**కదిరి, మేజర్ న్యూస్ :** ఎల్ఐసి జాతీయకరణ లక్ష్యాలను కొనసాగించే చర్యలను కేంద్ర ప్రభుత్వం చేపట్టాలని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కదిరి బ్రాంచ్ అధ్యక్షులు బి. షఫీ ఉల్లా, అనంతపురం ఉమ్మడి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ ఈనెల 19న ఎల్ఐసి జాతీయకరణ జరిగి 69 సంవత్సరాలు పూర్తి అవుతుందని వారు పేర్కొన్నారు. కంపెనీలు మోసాలు నుండి ప్రజలను కాపాడేందుకు వాటి స్థానంలో ప్రభుత్వ రంగ సంస్థగా ఎల్ఐసి ఏర్పాటు చేశారని తెలియజేశారు. ఎల్ఐసి సంస్థ దేశ ఆర్థిక వ్యవస్థలో 51 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టిందని తెలియజేశారు. ఆరోగ్యం బీమా ప్రతి భారతీయుడికి కనీస అవసరాలను హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై జీఎస్టీ బారాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా సిబ్బంది తగ్గిపోవడంతో పని భారం పెరిగిందని తక్షణం క్లరికల్, సబ్ స్టాప్ రిక్రూట్మెంట్ చేపట్టాలన్నారు. ఈనెల 20న బిజినెస్ డే గా ప్రకటించాలని, ఈ పిలుపును జయప్రదం చేయాలని వారి కోరారు. కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## కోడిగెనహళ్లిలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం




**పరిగి మేజర్ న్యూస్:** పరిగి మండలం కోడిగెనహళ్లిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం సర్పంచ్ సాకమ్మ పంచాయతీ కార్యదర్శి అరుణ ఎంపీడీవో శ్రీధర్ ఆర్డబ్ల్యూఎస్ మండల కోఆర్డినేటర్ మల్లికార్జున ప్రవీణ్ రెడ్డి శనివారం ప్రారంభించారు. పంచాయితీ రోడ్డులను శుభ్రపరిచి మొక్కలను నాటారు. అనంతరం స్వచ్ఛత గురించి మానవహారంతో తెలిపి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ మన చుట్టుప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.



## తెలుగుజాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్‌ను మరిచిపోదు..

### టీడీపీ నేతలు కుంచపు వెంకటేశులు, సిమెంట్ పోలన్న

### ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** :తెలుగు జాతి ఉన్నంత వరకు స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) పేరును మరిచిపోదని టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచపు వెంకటేశులు, టీడీపీ సీనియర్ నాయకులు వడ్డే సిమెంట్ పోలన్నలు పేర్కొన్నారు. దివంగత ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం నగరంలోని శ్రీనివాసనగర్‌లో గల టీడీపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగువారిని అణిచివేస్తూ డిల్లీ పాలన సాగుతున్న సమయంలో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి.. డిల్లీ పీఠాన్ని కదలించారన్నారు. ఆ రోజే తెలుగు వాడి సత్తా ఏంటన్నది దేశంలో అందరికీ తెలిసేలా చేశారన్నారు. మహిళలకు ఆస్థి హక్కు, రూ.2కే కిలో బియ్యం లాంటి ఎన్నో సంస్కరణలతో ఆయన పేదలకు అండగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో చల్లా రామాంజనేయులు, మంజునాథ్, సుధాకర్ బ్రహ్మయ్య, బాషా, వెంకటరాముడు, సూరి పరశురాముడు, గణేష్, మహబూబ్ బాషా, ఎంవీ గణేష్, వి.మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగుల ఆరాధ్య దైవం ఎన్టీఆర్

### - తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి



**పామిడి, మేజర్ న్యూస్** : బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అని తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు హమాలీ గోపాల్ గజమాలను వేసి ఘనం గా నివాళులర్పించారు. రాష్ట్రంలో అణచివేతకు గురవుతున్న బడుగు, బలహీన వర్గాలలో రాజకీయ చైతన్యం తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. అంతేకాకుండా మహిళలకు చట్టసభల్లో స్థానం కల్పిస్తూ ప్రాధాన్యమిచ్చారన్నారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్పీరా, మాజీ కౌన్సిలర్ చెన్నవరం మహబూబ్ బాషా, ఎంపీటీసీ మాజీ సభ్యులు జింకల సంజీవకుమార్, నల్లబోతుల శ్రీనివాసులు, జయకుమార్, విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్, ముస్లిం మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, టీడీపీ మాజీ పట్టణాధ్యక్షుడు బొమ్మా మోహన్ కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డే శివకుమార్, నాయకులు శ్రీరాములు, సుంకప్ప, శివ, షేక్షావలి, హుసేన్పీరా, గంపమల్లయ్య, బాబా తదితరులు పాల్గొన్నారు.

## చీపులేటి లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం..



**మడకశిర మేజర్ న్యూస్**: పర్యావరణ పరిరక్షణలో సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహెూన్నత కార్యక్రమంలో భాగంగా సత్యసాయి జిల్లా మడకశిర నగర పంచాయతీ పరిధిలో గల చీపులేటి గ్రామంలోని అంగన్వాడి కేంద్రం వద్ద స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం రోజు అంగన్వాడీ కార్యకర్త సవితమ్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా చిన్నారులకు శానిటేషన్ ద్వారా చేతులు శుభ్రం చేసుకోవాలని మరియు మనం నివాసముండే ఇళ్ల చుట్టూ శుభ్రంగా ఉంచుకోవాలని మరిన్ని శుభ్రత విషయాల గురించి చిన్నారులకు మరియు అక్కడికి విచ్చేసిన చిన్నారుల తల్లులకు మహిళలకు అంగన్వాడి కార్యకర్తలు సవితమ్మ సౌభాగ్యమ్మ అవగాహన కలిగించారు.

### నందమూరి తారక రామారావు( ఎన్టీఆర్)

## తెలుగుజాతి కీర్తి పతాక తెలుగు వారి ఆత్మగౌరవం

### నందమూరి తారక రామారావుకు ఘన నివాళులర్పించిన కూడేరు మండల టిడిపి నాయకులు



**కూడేరు, మేజర్ న్యూస్** : కూడేరు మండల కేంద్రంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం ఎన్టీఆర్ చిత్రపటానికి కూడేరు మండల నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూ దేరు మండల టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగుజాతి గుండెల్లో చెరగని జ్ఞాపకం క్రమశిక్షణకు పర్యాయపదం, తెలుగువారి ఆత్మగౌరవం, స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు అని కొనియాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు చుక్కలు చూపించిన ఎన్టిఆర్ దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలను ఐక్యపథంలో నడిపించి నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేశారు. కేంద్రంలో తొలి సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటు చేయించారు. ఒక ప్రాంతీయ పార్టీని దేశ రాజకీయాలకు దిక్సూచిగా మార్చారు అని తెలిపారు. 1991లో నంద్యాల లోక్‌సభ ఉప ఎన్నికలలో కాంగ్రెసు తరపున అభ్యర్థిగా అప్పటి ప్రధానమంత్రి పి.వి నరసింహారావు నిలబడగా, ప్రధానమంత్రి అయిన ఒక తెలుగువాడికి గౌరవ సూచకంగా ఎన్టీఆర్ ఎవరినీ పోటీగా నిలబెట్టకుండా హుందా రాజకీయాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు అని అన్నారు. రాష్ట్రం లో కిలో బియ్యం రెండు రూపాయలు, సంపూర్ణ మద్య నిషేధం, వంటి హామీలతో, మునుపెన్నడూ ఏ పార్టీ కూడా సాధించనన్ని స్థానాలు గెలిచి మళ్ళీ అధికారంలోకి వచ్చారు అని తెలిపారు. ప్రభుత్వ ఖజానాకు ఎంత భారం పడినా కూడా ఎన్టీఆర్ తన హామీలను అమలు పరిచారు. తెలుగు దేశం పార్టీలో అంతర్గత పరిస్థితుల కారణంగా ఎన్టిఆర్ నుంచి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పీఠాన్ని హస్తగతం చేసుకున్నారు. 1996 జనవరి 18న ఎన్టిఆర్ గుండెపోటుతో మరణించారు. భౌతికంగా ఆయన దూరమైనా ప్రజలు, అభిమానుల గుండెల్లో చిరస్మరణీయమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. ముప్పైమూడేళ్ళ తెర జీవితంలోను, పదమూడేళ్ళ రాజకీయ జీవితంలోను నాయకుడిగా వెలిగిన ఎన్టీఆర్ చిరస్మరణీయుడు. కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి, జయప్రకాష్ గౌడ్ కురుగుంట ప్రసాద్, భాస్కర్ గౌడ్, బాట వెంకటేశు, బొమ్మయ్య, నారాయణస్వామి, పుట్టా నరేష్. కూడే రు సర్పంచ్ భర్త సన్నా, ఎర్రి స్వామి, ఓబుల్ పతి, శ్రీధర్, కుమార్, ఓంకార్, భీమ, వెంకటేష్, అఫలప్ప, ఇప్పేరుశివ, ఎంఎం హళ్దీ రాజప్ప, కూడేరు మండల టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





### రాష్ట్రంలో రాజకీయ చెత్తను

## తొలగించిన నేత ఎన్టీఆర్

### ఎన్టీఆర్ వర్ధంతి నాడు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ద్వారా నివాళులు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్**: వందేళ్ళ చరిత్ర కలిగిన జాతీయ పార్టీ ద్వారా కొనసాగిన కుటుంబ పాలన ద్వారా రాష్ట్రం లో పేరుకు పోయిన కుళ్ళిన చెత్తా చెదారాలను ఊడ్చి వేసి సమాజ హితం కోరే నవతరం రాజకీయాలను రాష్ట్రానికి అందించిన మహా నేత సంక్షేమ సారథి ఆంధ్రుల అన్నగా గుర్తింపు పొందిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పలు నాయకులు పేర్కొన్నారు. స్థానిక బస్ షెల్టర్ వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. దేశ రాజకీయాలను ఆంధ్రుల పౌరుషం, ఆత్మగౌరవం చుట్టూ నడిపిన నేత ఎన్టీఆర్ అన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అని నిరుపేదలకు సంక్షేమ అభివృద్ధి ద్వారా సేవలందించి ఆంధ్రుల ఉన్నన్నాళ్లు గుర్తుండిపోయే చరిస్మా కలిగిన నేత మిగిలిపోయారన్నారు. రాజకీయాలంటే అధికారం చలాయించడం కాదు ప్రజలకు సేవ చేయడమని నిరూపించారన్నారు. ప్రతి నిరుపేద కడుపునిండా భోంచేయాలి ఆలోచనతో ప్రథమంగా రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం, సబ్సిడీ ధరలపై పంచలు చీరలు అందించారని, రైతాంగ సంక్షేమం కోసం ఉచిత విద్యుత్తు ప్రారంభించారన్నారు. భావి రాజకీయ నాయకులకు మార్గదర్శిగా సంక్షేమ పథకాలకు రూపశిల్పిగా నిలిచిపోయారన్నారు. అంతటి ప్రశస్తి కలిగిన వ్యక్తి వర్ధంతిని ప్రజలకు ఆరోగ్యవంతమైన వాతావరణ కల్పన కోసం, పరిసరాల పరిశుభ్రత కోసం బాబు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని అమలు చేయడం ఆయనకు అందించే నిజమైన నివాళులు అన్నారు. నిత్యం పరిసరాల పరి శుభ్రత ప్రజల ఆరోగ్య వంతమైన జీవనం కోసం పారిశుధ్య పనులు ద్వారా కృషి చేసే పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు తన వంతు సేవగా తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ దుస్తులు పంపిణీ చేశారు. కూటమి నాయకులు చేత చీపురులు పట్టి వీధులు , కాలువలు శుభ్రపరిచారు. ఈ సందర్భంగా తెలుగు పౌరుషానికి, ఆంధ్రు లకు ప్రపంచ స్థాయి గుర్తింపుకు కృషిచేసిన ఎన్టీఆర్ సేవలను, పరిపాలన విధానాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, రమేష్ బాబు, కోట్ల బాబి, సంకేపల్లి రమేష్, తుమ్మల సూరి, నారాయణస్వామి, చికెన్ తిరుపాల్, రంగయ్య, ఐ టీడీపీ రాజు, బిజెపి మండల కన్వీనర్ అంజన్ రెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత..





### డిఈవో ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు అన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని స్థానిక డిఈఓ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా డీఈఓ కార్యాలయ అధికారులు సిబ్బందితో పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కార్యాలయ అధికారులు సిబ్బందితో కలిసి డీఈవో ప్రసాద్ బాబు జిల్లా విద్యాశాఖ కార్యాలయ ప్రాంగణం లో చెత్త చెదారాన్ని శుభ్రం చేయించారు.



## టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** దివంగత మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకులు, తెలుగు ప్రజల అభిమాన నటుడు నందమూరి తారకరామారావు వర్ధంతిని శనివారం ఆత్మకూరు మండల టిడిపి కార్యాలయంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు టిడిపి మండల కన్వీనర్ బి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నందమూరి తారక రామారావు చిత్రపటానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించి నివాళు లర్పించారు. శ్రీనివాసులు మాట్లాడుతూ సినీ నటుడిగా, రాజకీయ నాయకుడిగా నందమూరి తారకరామారావు తెలుగు ప్రజలకు ఎనలేని సేవలు అందించారని, తెలుగు ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కు నివాళులర్పించిన ఎంపీటీసీ కృష్ణారెడ్డి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగు సినీ దిగ్గజం ఎన్టీ రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి రాచానుపల్లి ఎంపీటీసీ కృష్ణారెడ్డి శనివారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినీ నటుడుగా ఎన్టీ రామారావు అనేక సినిమాలలో తన నటనతో తెలుగు ప్రజలలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని, ఆ తర్వాత ఎన్టీ రామారావు టిడిపిని స్థాపించిన కొన్ని నెలల్లోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నికై ప్రజలకు మేలు చేసే ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.

## స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్ పై ప్రతిజ్ఞ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలం రాచానుపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్రా -స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ బి.ఆంజినేయులు, సచివాలయ ఉద్యోగులు, పంచాయితీ కార్మికులతో స్వచ్ఛ ఆంధ్రాపై ప్రభుత్వం ఆదేశాల మేరకు అందరితోనూ ప్రతిజ్ఞ చేశారు. పంచాయతీలో పలు చోట్ల పేరుకుపోయిన చెత్త చెదారాన్ని పంచాయతీ కార్మికులు తొలగించారు. పంచాయతీ కార్యాలయం, చుట్టు ఆవరణాన్ని శుభ్రం చేయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని స్వచ్ఛ గ్రామ పంచాయితీగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. అనంతపురము అర్బన్‌లోని నాలుగు, రూరల్ మండల పరిధిలోని అన్ని పంచాయితీల్లోని స్వచ్ఛ ఆంధ్రా – స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని పంచాయితీ కార్యదర్శులు ఆధ్వర్యంలో పంచాయితీ కార్మికులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు.

## ఎన్టీఆర్ ఎవరికీ అందనంత ఎత్తైన శిఖరం..ఎమ్మెల్యే దగ్గుపాటి

### అర్బన్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున వర్ధంతి కార్యక్రమం

### ఆర్ట్స్ కళాశాల, జడ్పీ, అర్బన్, జిల్లా కార్యాలయాల వద్ద జనసంద్రం

### దగ్గుపాటి ఆధ్వర్యంలో నగరంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు

### నేటి సంక్షేమ పథకాలకు స్ఫూర్తి ఎన్టీఆరే.. ఎమ్మెల్యే దగ్గుపాటి

### ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకు సాగుతాం.. జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ అనే పేరే ఒక సంచలనమని.. ఆ పేరు తెలుగు ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా ఉంటుందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో ఇవాళ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ముందుగా అర్బన్ టీడీపీ కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆ తర్వాత ఆర్ట్స్ కళాశాల వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం, జడ్పీ కార్యాలయం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహాల వద్ద పెద్ద ఎత్తున వర్ధంతిని నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి లతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి వందలాది టీడీపీ శ్రేణులు తరలిరావడంతో అక్కడ రోడ్లన్నీ జనసంద్రంగా మారాయి. ఎక్కడ విన్నా జోహార్ ఎన్టీఆర్ నినాదాలే వినిపించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ తెలుగు వాడి ఆత్మగౌరవం కోసం 42ఏళ్ల క్రితం ఎన్టీఆర్ పార్టీ స్థాపించి..9నెలల్లోపే ముఖ్యమంత్రి అయ్యారన్నారు. ఎన్టీఆర్ ను మించిన నాయకుడు కాని నటుడు మరొకరు లేరని.. ఇక భవిష్యత్ లో కూడా రాలేరన్నారు. బడుగు, బలహీన వర్గాలను చట్ట సభలకు పంపి రాజకీయం చైతన్యం తీసుకొచ్చారన్నారు. 2రూపాయలకే కిలో బియ్యం తీసుకొచ్చి.. సంక్షేమ పథకాలకు నాంది పలికారన్నారు. ఎన్టీఆర్ మరణం తర్వాత కష్టకాలంలో చంద్రబాబు ఆ బాధ్యతలు తన భుజ స్కందాల మీద వేసుకున్నారన్నారు. ఆ రోజు నుంచి నేటి వరకు పార్టీని ఎన్నో మెట్లు ఎక్కించారని వివరించారు. కోటి సభ్యత్వాలు దేశంలో ఒక్క తెలుగుదేశం పార్టీకి తప్ప ఏ రాజకీయ పార్టీకి లేవని.. నారా లోకేష్ ఆధ్వర్యంలో సభ్యత్వాల నమోదులో రికార్డు సృష్టించామన్నారు. కార్యకర్తల జీవితానికి భరోసా ఇచ్చేలా సభ్యత్వాల నమోదు ఉందన్నారు. ఇదంతా ఆ రోజు ఎన్టీఆర్ పార్టీ పెట్టడం వలననే ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. మరోవైపు జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ స్ఫూర్తితో తామంతా ముందుకు సాగుతామన్నారు...

### ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అర్బన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదర్శ నగర్ లోని గుడిసెల్లో నివాసం ఉంటున్న పేదలకు ఎమ్మెల్యే దగ్గుపాటి దోమతెరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. అక్కడ పేదల కష్ట సుఖాలు అడిగి తెలుసుకున్న తర్వాత సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రి వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా భోజనం వడ్డించారు. పార్టీ శ్రేణులు కూడా నగరంలోని 50డివిజన్లతో పాటు నాలుగు పంచాయతీలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

## సైబర్ మోసగాడు అరెస్ట్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

వివిధ ఆసుపత్రులలో అడ్మిట్ అయిన పేషెంట్ బంధువులకు ఆరోగ్య శ్రీ డిపార్ట్మెంట్ నుంచి ఫోన్ చేస్తున్నాము అని చెప్పి వాళ్ళతో డబ్బులు ఫోన్ పే మరియు గూగుల్ పే ద్వారా వేయించుకుంటున్న సైబర్ మోసగాడు సాకే శివయ్య అరెస్ట్ చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం, దుబ్బర్ల పల్లి గ్రామానికి చెందిన సాకే శివయ్య ఎస్/ఓ సాకే ఓబులేసు బి.ఎడ్ చదివి బెట్టింగ్ మరియు జల్సా లకు అలవాటు పడి అక్రమంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో లిరక్త బంధం గ్రూప్ ఆర్గనైజేషన్ ట్రస్ట్‌లి అనే వాట్సాప్ గ్రూప్ లో ఇతను జాయిన్ అయి , ఆ గ్రూప్ లో ఎవరికి అయితే రక్తం అవసరం వుందో ఆ సెల్ నెంబర్ కు ఫోన్ చేసి నేను ఆరోగ్య శ్రీ డిపార్ట్మెంట్ నుంచి ఫోన్ చేస్తున్నాము మీకు ఉచితంగా ట్రీట్మెంట్ కావాలంటే మీరు కొంత డబ్బు చెల్లించాలి అని వారి నుంచి ఫోన్ పే మరియు గూగుల్ పే ద్వారా డబ్బులు వేయించుకొని ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి వారిని మోసం చేస్తున్నాడు ఈ క్రమంలో 13.01.2025 వ తేదిన ఇలాగే అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అర్తో వార్డ్ మరియు గైనిక్ వార్డ్ నందు వున్న 5 మంది పేషెంట్ లకు ఫోన్ చేసి వారి నుంచి 12,000 వేల రూపాయలు వేయించుకొని వారికి మోసం చేశాడు, ఈ విషయం పై ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ గారు ఇచ్చిన పిర్యాదు మేరకు సి.ఆర్..ఎన్.ఓ.12/2025 యు/ఎస్ 318(4) బి.ఎన్.ఎస్ ఆక్ట్ క్రింద కేస్ నమోదు చేయడమైనది, ఈ దినం సదరు సాకే శివయ్య ను పట్టుకొని అరెస్ట్ చేయడమైనది. ఈ విధంగా ఇతను ఈ నేరం గత సం,,రం డిసెంబర్ నెల నుంచి ఇప్పటి వరకు 12 మందికి మోసం చేసినాడు. మొత్తం సుమారు 30 వేల రూపాయలు అక్రమంగా ఆర్జించి మోసం చేసినాడు. ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి అనుమానం కలిగిన యెడల ఈవిధంగా ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేసి మోసం చేసే వాళ్ళను నమ్మవద్దండి , ఏదైనా చెక్ చేసుకొని ముందుకు వెళ్ళండి లేదంటే సైబర్ టోల్ ఫ్రీ నంబర్1930 , ఇంకా డయల్ 100 మరియు లోకల్ పోలీస్ ను సంప్రదించండి.






జిల్లాలోని దేవాలయాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు

» మొదటి పేజీ తరువాయి

బందోబస్తు విధుల కోసం పోలీసు సిబ్బందిని కేటాయించామన్నారు. భక్తులు అసౌకర్యానికి గురి కాకుండా ఏర్పాట్లు చేసుకునే విధంగా దేవాలయ కమిటీలకు సూచించామన్నారు. భక్తులు తాకిడి అధికంగా ఉన్న దేవాలయాల వద్ద బ్యారికేడింగ్, క్యూ మెయింటేనెన్స్ తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దేవాలయాలు పరిసరాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా బందో బస్తుతో పాటు ఆయా పరిసరాలలో దొంగతనాలు జరుగకుండా ప్రత్యేక నిఘా వేశామన్నారు. గస్తీ పెంచామన్నారు. మొబైల్ సెక్యూరిటీ హ్యాండ్ హెల్డ్ డివైస్ (పామిల్లాన్ మొబైల్ డివైస్) ద్వారా అనుమానితులను చెక్ చేయనున్నారని తెలిపారు.

## రక్తదాన శిబిరంలో పాల్గొన్న టిడిపి యువ నాయకులు పట్నం నాగేష్



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలో టిడిపి పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసినట్లు శింగనమల మండల టిడిపి యువ నాయకులు పట్నం నాగేష్ తెలియజేశారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ చేతుల మీదుగా మెమెంటో అందుకోవడం సంతోషకరమని తెలియ జేశారు. ఈ సందర్భంగా పట్నం నాగేష్ మాట్లాడుతూ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని తెలియజేశారు.



ఎంతోమంది అభాగ్యులకు అత్యవసర సమయంలో రక్తం ఎంత ఉపయోగపడుతుందని,ఎంతో మందికి ప్రాణత్యాగం చేసినట్లు అవుతుందని తెలియజేశారు. ఇంత మంచి సంకల్పం చేసిన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలకు టిడిపి నాయకులు, కార్యకర్తలు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలియజేశారు.

# కనబడుటలేదు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** కటిక అఖిల వయస్సు 26 సంవత్సరాలు భర్త దూదేకుల షేక్షావలి మరియు దూదేకుల షాకీర్ వయసు మూడు సంవత్సరములు, డోర్ నెంబర్ 100 /162, సత్యదేవ నగర్ అనంతపురం టౌన్ పై తెలిపిన అఖిల అనే ఆమె తన మూడు సంవత్సరాల కొడుకుతో పాటు 13/01/2025 ఉదయం సుమారు10:00 గంటలకు ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఎక్కడికో వెళ్లిపోయినది పై తెలిపిన మహిళ మరియు బాబు యొక్క ఆచూకీ తెలిసిన యెడల ఈ కింది నంబర్లకు తెలియజేయగలరని 4వ టౌన్ పోలీస్ స్టేషన్ అనంతపురం టౌన్ రవి హెచ్.సి 9948823346, సి.ఐ 9346010581, షేక్షావలి భర్త 8885165226 సమాచారాన్ని అందించాలని కోరారు.

## తప్పెట్లతో ర్యాలీగా ఏకసభ్య కమిషన్ వినతిపత్రాలు అందచేద్దాం - బీసీఆర్ దాస్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ అమలులో భాగంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నియమించిన రాజీవ్ రంజాన్ మిశ్రా నేతృత్యంలోని ఏక సభ్య కమిషన్ ఈనెల 21న అనంతపురము జిల్లా కలెక్టరేట్‌లో వినతులు స్వీకరించనుందని, ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని ప్రతి గ్రామం నుండి మాదిగలు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీఆర్ దాస్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాటంతో ఎస్సీ వర్గీకరణ కళ త్వరలోనే నెరవేరనుందని, 20న ప్రతి గ్రామం ప్రతి మండలం నుండి మాదిగలు తప్పేట్లతో అనంతపురంలో ఉన్న జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గరకు వద్దకు చేరుకోవాలని సూచించారు. అనంతరం అక్కడ అంబేద్కర్‌కు నివాళులర్పించి తప్పెట్లతో ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ కమిషన్ చైర్మన్ వినతిపత్రాలు అందచేయనున్నట్లు బీసీఆర్ దాస్ తెలిపారు.

### జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో

# స్వర్ణ ఆంధ్రా - స్వచ్ఛ ఆంధ్రా




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు జిల్లా విద్యుత్ కార్యాలయంలో స్వర్ణ ఆంధ్రా-స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమాన్ని ఎస్ఈ సంపత్ కుమర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ సంపత్‌కుమర్ విద్యుత్ డిఈలు, ఏడిలు, ఏఈలు, కార్యాలయ అధికారులు, ఉద్యోగులతో స్వర్ణ ఆంధ్రా-స్వచ్ఛ ఆంధ్రాపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కార్యాలయ ఆవరణంలో అధికారులందరూ స్వయంగా చీపుర్లు పట్టుకుని శుభ్రం చేశారు. ఎస్ఈ సంపత్‌కుమర్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రత కోసమే రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రతి నెల మూడవ నెల నిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వర్ణ ఆంధ్రా- స్వచ్ఛ ఆంధ్రాలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎల్ఐసి జాతీయ కరణ లక్ష్యాలను కొనసాగించాలి

**జీఎస్టీ భారాన్ని తొలగించండి**

**జనవరి 20 బిగ్ బిజినెస్ డే పిలుపును జయప్రదం చేద్దాం**

**ఎల్ఐసి ఉద్యోగుల సంఘం**

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** ఎల్ఐసి జాతీయకరణ లక్ష్యాలను కొనసాగించే చర్యలను కేంద్ర ప్రభుత్వం చేపట్టాలని, ఎల్ఐసి ఉద్యోగుల సంఘం తాడిపత్రి బ్రాంచ్ అధ్యక్షులు పి.సురేష్ , ప్రధాన కార్యదర్శి జి.రాము , పత్రికా ప్రకటనలో శనివారం డిమాండ్ చేశారు. జనవరి 19న ఎల్ఐసి జాతీయకరణ జరిగి 69 సంవత్సరాలు పూర్తవుతుందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. 245 ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల మోసాల నుంచి ప్రజలను కాపాడేందుకే వాటి స్థానంలో ఒక ప్రభుత్వ రంగ సంస్థగా ఎల్ఐసి ని ఏర్పాటు చేశారని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ రంగ ఎల్ఐసి ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సిన బాధ్యత కేంద్రంలోని ప్రభుత్వంపై ఉందని అన్నారు. గత 69 ఏళ్లుగా ప్రజల సొమ్ము,ప్రజా సంక్షేమానికి అనే నినాదంతో ఎల్ ఐ సి సంస్థ,దేశ ఆర్థిక వ్యవస్థ లో 51 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టిందని,అనుక్షణం దేశ సర్వతోముఖాభివృద్ధి కోసం అహరహం పనిచేస్తోందన్నారు. ఆరోగ్యం, బీమా ప్రతి భారతీయుడికి కనీస అవసరాలని హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై జీఎస్టీ భారాన్ని పూర్తిగా తొలగించాలని అన్నారు. ఎల్ఐసి సంస్థకు వెన్నెముకలుగా ఉన్న 14 లక్షల మంది ఏజెంట్ల న్యాయమైన సమస్యలపై వారి సంఘాలతో చర్చించి పరిష్కరించాలని వారు కోరారు. దేశవ్యాప్తంగా సిబ్బంది తగ్గిపోవడంతో పని భారం పెరిగిందని, తక్షణం క్లరికల్, సబ్ స్టాఫ్ రిక్రూట్మెంట్ చేపట్టాలని కోరారు.

**జనవరి 20 బిగ్ బిజినెస్ డే పిలుపును జయప్రదం చేయండి :**

ఎల్ఐసి దేశవ్యాప్తంగా ప్రత్యేక వ్యాపార దినంగా జనవరి 20ని ప్రకటించిందని, ఈ పిలుపును జయప్రదం చేయాలని వారు కోరారు. అనేక ఆకర్షణీయమైన నూతన పాలసీలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఎల్ఐసిలో పాలసీలు తీసుకోవాలని,తద్వారా తమ కుటుంబాలకు బీమా రక్షణ ,దేశ ఆర్థిక వ్యవస్థ కు స్వావలంబన కల్పించాలని వారు కోరారు. బీమా రక్షణకు, రాబడికి, సేవలకు, చెల్లింపులకు నికరమైన ప్రభుత్వ హామీ ఉండడం ఎల్ఐసి ప్రత్యేకతలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.



## కురుగుంట అందుల ఆశ్రమంలో నందమూరి తారకరామారావు వర్ధంతి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** యుగపురుషుడు నందమూరి తారకరామారావు వర్ధంతిని శనివారం అనంతపురము రూరల్ మండలం కురుగుంట గ్రామంలోని అందుల ఆశ్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షులు మారినేని నారాయణస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నారాయణస్వామి మాట్లాడుతూ సీనినటుడిగా, రాజకీయ నాయకుడిగా తెలుగు ప్రజల గుండెలో చెరిగిపోని అభిమానాన్ని సంపాదించిన మహానీయుడు నందమూరి తారకరామారావు అని కొనియాడారు. అనంతరం ఆశ్రమంలో అంధులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జయరాం, వెంకటరాముడు ,ధర్మేంద్ర ,రంగా ,జాఫర్ ,సుబ్బరాయుడు ,వాటర్ ప్లాంట్ గోపాల్ ,ఆటో వెంకట్రాముడు శివ ,అల్లా ,బక్క సాయి ,మనోజ్ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ స్ఫూర్తితోనే రాజకీయ ప్రవేశం : డేగల కృష్ణమూర్తి

**రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలుస్తున్న వారందరికి ప్రత్యేక కృతజతలు**

**శింగనమల,మేజర్ న్యూస్ :** టిడిపి పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్ఫూర్తితోనే తాను తన కుటుంబము రాజకీయాల్లోకి వచ్చామని అనంతపురం జిల్లా టిడిపి అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి తెలియజేశారు. శింగనమల నియోజకవర్గ కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డేగల కృష్ణమూర్తి మాట్లాడుతూ తాను రైతు కుటుంబానికి చెందిన వాడినని అయితే మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్,ముఖ్యమంత్రి చంద్రబాబు లను స్ఫూర్తిగా తీసుకుని తాను రాజకీయాల్లోకి వచ్చానని తెలియజేశారు.ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించడంతో పాటు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి ఎంతోమంది అభాగ్యులకు ప్రాణదాతలుగా నిలుస్తున్న టిడిపి నాయకులు,కార్యకర్తలకు ప్రత్యేక కృతజతలు తెలియజేశారు. ఇంత గొప్ప కార్యక్రమం చేపట్టిన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణశ్రీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు.కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాల పై అవగాహన

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రోడ్డు భద్రత వారోత్సవాలపై అవగాహన కార్యక్రమాన్ని నగరంలోని నెహ్రు యువ కేంద్రంలో శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిటిసి ఎమ్. వీర్రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత పై అవగాహన కలిగి ఉండాలన్నారు. రోడ్డు ప్రతి నెల జిల్లాలో దాదాపు 30 మంది, దేశంలో ప్రతి సంవత్సరం లక్షల మంది రోడ్డు ప్రమాదాల ద్వారా చనిపోవడం జరుగుతుందన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలపై వాలెంటీర్లు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించి విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు చిహ్నాలు,గుర్తులు,తృతీయ పార్టీ ఇన్సూరెన్స్ ప్రాధాన్యత ప్రమాదాలకు కారణాలు మంచి డ్రైవింగ్ అలవాట్లు, డ్రైవింగ్ పద్ధతులపై అవగాహన కల్పించారు అనంతరం యువతకు మై భారత్ టీ షర్టులు, టోపిలు పంపిణి చేసి రోడ్డు భద్రత వారోత్సవాలపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘు ప్రసాద్, నెహ్రూ యువ కేంద్రం ప్రోగ్రాం ఇన్చార్జి జి. శ్రీనివాసులు, ఫుట్బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వేణుగోపాల్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత కే. జయ మారుతి, యువజన జాగృతి సొసైటీ అధ్యక్షులు వెంకటేష్ పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై ఏకసభ్య కమిషన్‌కు వినతిపత్రాలు అందించడానికి తరలిరండి

**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా.చెన్నోళ్ల తిరుపాలు**




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రాజీవ్ రంజన్ మిశ్రా ఆధ్వర్యంలో ఏకసభ్య కమిషన్ ఈనెల 20న జిల్లా కలెక్టరేట్‌లోని రెవిన్యూ భవన్‌కు రానుందని, ఈ కార్యక్రమానికి జిల్లా పెద్ద ఎత్తున మాదిగ యువత, మేధావులు, ఉద్యోగులు తరలివచ్చి వినతిపత్రాలు అందించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా.చెన్నోళ్ల తిరుపాలు పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని ఎస్సీ మున్సిపల్ ఉద్యోగుల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో తిరుపాలు, ఎస్సీ మున్సిపల్ ఉద్యోగులు, వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.అజయ్ బాబు మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాలలో ఉన్న 59 కులాలకు జనాభా దామాషా ప్రకారం ప్రతి కులానికి సమానంగా రిజర్వేషన్ ఫలాలు అందినప్పుడే ఆ కులాలు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో అభివృద్ధిని సాధిస్తాయని, జిల్లాలో ఉన్న మాదిగ ప్రజా సంఘాలు మేధావులు,ఉద్యోగులు, విద్యార్థులు వేలాదిగా తరలివచ్చి కమిషన్ దృష్టికి మన కులానికి జరుగుతున్న అన్యాయాన్ని అర్జీ రూపంలో తెలియజేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మున్సిపల్ ఉద్యోగుల సంఘం ట్రెజరర్ ఎం. ఓబులేసు, ఎమ్మార్పీఎస్ నాయకులు మెచ్చిరి జయప్రకాష్, మందల పకీరప్ప, చిన్న వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.

# గర్భం నుంచే కాపాడుకుందాం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పుట్టుకతో వచ్చే లోపాలు అనేవి పుట్టుక సమయంలోనే ఉండే లోపాలు లేదా రుగ్మతలు. ఇవి గర్భధారణలో ఏదైనా దశలో సంభవించవచ్చు. సాధారణంగా, గర్భధారణ ప్రారంభ మూడు నెలల్లో, బిడ్డ అవయవాలు ఏర్పడే సమయంలో ఎక్కువగా జన్మ లోపాలు వస్తాయి. ఇవి శరీరంలోని ఏ భాగానికైనా ప్రభావం చూపవచ్చు మరియు రోగి, కుటుంబం, సమాజంపై జీవితాంతం ఆరోగ్య సమస్యలను కలిగించవచ్చు. భారతదేశంలో ప్రతి ఏడాది సుమారు 1-3% శిశువులు జన్మ లోపాలతో పుట్టడం వల్ల సుమారు 2.7 కోట్ల శిశువులకు ఈ సమస్య తలెత్తుతోంది. ప్రతి సంవత్సరం జనవరి నెలలో పుట్టుకతో వచ్చే లోపాల అవగాహన నెల (పుట్టుకతో వచ్చే లోపాల అవగాహన నెల-బి.డి.ఎ.ఎం) జరుపుకుంటారు. దీని ఉద్దేశం పుట్టుకతో వచ్చే లోపాల గురించి అవగాహన పెంచడం మరియు పుట్టుక లోపాలతో పుట్టిన పిల్లల జీవితాలను మెరుగుపరిచే ప్రయత్నాలను ప్రోత్సహించడం. ఈ సంవత్సరానికి థీమ్: "మీ కోసం ఉత్తమం, మీ బిడ్డ కోసం ఉత్తమం" ప్రతీ తల్లి గర్భధారణ సమయంలో నిరంతరం వైద్యుడిని సంప్రదించి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. చాలా పుట్టుకతో వచ్చే లోపాలను గర్భధారణ సమయంలో గుర్తించవచ్చు. గర్భధారణ మొదటి మరియు రెండవ త్రైమాసికాల్లో చేసే స్క్రీనింగ్ పరీక్షలు లేదా అల్ట్రాసౌండ్ స్కాన్లు లోపాలను ముందుగా గుర్తించడంలో సహాయపడతాయి. నివారణనే చికిత్స కంటే మెరుగైనది అని మనందరికీ తెలిసిందే. కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా జన్మ లోపాల వచ్చే అవకాశాలను తగ్గించవచ్చు. అందరూ ఆరోగ్యవంతమైన శిశువును కలిగి ఉండే అవకాశాలను పెంచుకోవడానికి ఈ చిన్న చిట్కాలను అనుసరించండి.

**పుట్టకతో వచ్చే లోపాలను నివారించేందుకు 6 ముఖ్య సూచనలు:**

**విటమిన్లు, ఫోలిక్ యాసిడ్ తీసుకోండి:**

బి-కాంప్లెక్స్ విటమిన్లు కొత్త కణాలను తయారు చేయడానికి అవసరం. ముఖ్యంగా ఫోలిక్ యాసిడ్. బలమైన ఆహారంలో సరైన విటమిన్లు మరియు



**డాక్టర్ ఏ. మహేష్**
**కన్సల్టెంట్ పిల్లల వైద్య నిపుణులు, కిమ్స్ సవీరా, అనంతపురం**

ఖనిజాలు ఉండటం తల్లీ బిడ్డ ఆరోగ్యానికి చాలా ముఖ్యం. ఫోలిక్ యాసిడ్ గర్భధారణకు మూడు నెలల ముందు మరియు ప్రారంభ 12 వారాల్లో రోజుకు 400 మైక్రోగ్రామ్స్ తీసుకోవాలి. ఇది మెదడు, వెన్ను వంటి ప్రధాన జన్మ లోపాలను నివారించడంలో సహాయపడుతుంది.

**మందులు గురించి వైద్యుడితో చర్చించండి:**

కొత్త మందులు ప్రారంభించడానికి లేదా ప్రస్తుత మందులను ఆపే ముందు తప్పనిసరిగా వైద్య సలహా తీసుకోండి.

**టీకాలు సమయానికి వేయించుకోండి:**

టీకాలు అనేవి ఆరోగ్యాన్ని కాపాడటానికి కీలకం. ఫ్లూ టీకాలు, టిటానస్ టీకా లు వంటివి చాలా ముఖ్యం. ఫ్లూ వంటి రోగాలు ముందస్తుగా ప్రసవం చేసే ప్రమాదాన్ని పెంచుతాయి. అందుకే టీకాలు సమయానికి వేయించుకోవాలి.

**గర్భానికి ముందు లైంగిక వ్యాధులను తొలగించండి:**

గర్భధారణకు ముందు లైంగిక వ్యాధులు ఉన్నాయా లేదా అనేది నిర్ధారించాలి.

ఆరోగ్యకరమైన బరువును కలిగి ఉండండి:

తక్కువ బరువు లేదా అధిక బరువు తల్లులు జన్మ లోపాల ప్రమాదాన్ని పెంచుతాయి. క్రమమైన వ్యాయామం, సమతుల ఆహారం ద్వారా సరైన బరువును చూసుకోవాలి. గర్భిణి తల్లికి అవసరమైన బరువు పెరగడం కూడా వైద్యుడి సూచనల మేరకు ఉండాలి.

విషప్రభావ కలిగించే పదార్థాలను దూరంగా ఉంచండి:

గర్భధారణ సమయంలో మద్యం, పొగాకు, ఇతర నషావ్యసన పదార్థాలను దూరంగా ఉంచి మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోండి.

మీ ఆరోగ్యం... మీ బిడ్డ ఆరోగ్యం! జాగ్రత్తలు తీసుకోండి, ఆరోగ్యవంతమైన భవిష్యత్తును సృష్టించండి.

# తెలుగు వారి గుండెల్లో ఎన్టీఆర్ ఎన్నటికీ చిరస్మరణీయులు





## మహానేత ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో ఘన నివాళులు

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా హిందూపురం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. మంగళవారం నాడు ఎన్టీఆర్ సర్కిల్ తారకరామారావు సర్కిల్స్, పాండురంగ నగర్ ఎన్టీఆర్ పార్క్ బెంగళూర్ రోడ్డు సూగురు నందు ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ అమర్ రహే జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తారకరామారావు ఆరు అడుగుల ఆజానుభావుడు అందమైన రూప సౌందర్యం చెక్కు చెదరని ఆత్మస్థైర్యం తెలుగుతనం ఉట్టిపడే నిలువెత్తు రూపం చూడగానే రెండు చేతులెత్తి నమస్కరించాలనిపించే అద్భుత వ్యక్తిత్వం పేదల ఆరాధ్యదైవం తెలుగుతేజం ఎన్టీఆర్ అని తన నటనా చాతుర్యంతో తెలుగు సినీ పరిశ్రమను ఒక ఊపు ఊపి ఎన్నో విలక్షణ పాత్రలకే ప్రాణం పోసి సినీ ప్రేక్షకులు హృదయాలలో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న తెలుగు కళామతల్లి ముద్దు బిడ్డ ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. రాజకీయాలలో నూతన ఒరవడి సృష్టించిన రాజకీయ రారాజు దేశ రాజకీయాల్లోకి విప్లవాలు తీసుకొచ్చి చరిత్ర సృష్టించిన యుగపురుషుడు ఎన్నో పథకాలతో పేద ప్రజల హృదయాలు గెలిచిన విజయుడు ఎన్టీఆర్ అని తెలుగు భాష ఉన్నంత వరకు సూర్య చంద్రలు ఉన్నంత వరకు కారణజన్ముడు, ఎన్టీఆర్ తెలుగువారి గుండెల్లో ఎప్పటికి ఆయన సేవలు చిరస్మరణీయంగా మిగిలే ఉంటాయన్నారు. హిందువురాన్ని తన స్వంత పుట్టిల్లు గా భావించి పురప్రజలకు విశిష్ట సేవలు అందించారని ఆయన వేసిన పునాదే ఈ కంచుకోటని ఆయనను స్మరిస్తూ ఆయన ఆశయాలను తనయుడు నందమూరి బాలకృష్ణ ముందుకు తీసుకెళున్నారని పుర ప్రజల కి సేవా స్ఫూర్తితో నేర్పిన క్రమశిక్షణ అంకితం పార్టీ శ్రేణులు అనుసరరిస్తున్నారన్నారు. మహోన్నత ఆశయాలతో పార్టీ ని స్థాపించి ఎవ్వరు ఊహించని విధంగా సంక్షేమ పథకాలను పేదలకు వరాలు గా అందించారని అన్ని వర్గాలు మన్నలపొందిన నాయకుడిగా ప్రజల హృదయాల్లో ఆయన నిలిచిపోతారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వారి బంధువులకు అన్నదానం కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప పట్టణాధ్యక్షులు డిఈ రమేష్ కుమార్, నాయకులు నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి షఫీ ఉల్లా, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవనహల్లి ఆనంద్, కురవ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ, పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ చంద్రమోహన్ యాదవ్, కౌన్సిలర్లు రాఘవేంద్ర, ఆయుబ్, మంజుల, దుర్గానవీన్, హరీష్, నాగేంద్ర, నాయకులు అమరనాథ్, భాస్కర్, ప్రెస్ వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, సుమో, సీనా, కురుబ మలికార్జున, మురళి, మోదశివ పార్లమెంటు లీగల్ సెల్ అధ్యక్షులు శివ శంకర్, తెలుగు మహిళలు వెంకటలక్ష్మి, విజయలక్ష్మి, అరుణమ్మ, గీతమ్మ, గంగమ్మ, ఐటీడీపీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్, శ్రీనివాసులు, అంజాద్ రఫిక్ భాషా, ఫక్రోద్దీన్, దాదా ఖాన్, సునీల్, గంగాధర్, నాగార్జున, కొట్నూర్ నాగభూషణం చింటూ రవి, సికిందర్ షబ్బీర్, అంజి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిట్టూరు నిలయం నిర్మాణంకు భూమిపూజ

**పామిడి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బొద్రాయి వద్ద నిట్టూరు నిలయం సరస్వతీ విద్యా మందిరం నూతన భవనాల నిర్మాణానికి శనివారం పారిశ్రామిక వేత్త రాంప్రసాద్ దంపతులు భూమి పూజ నిర్వహించారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో నూతన భవాణాలను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యక్షులు బొల్లు శ్రీనివాసరెడ్డి,



కార్యదర్శి ఈ బసవరాజు, కమిటీ సభ్యులు, పాఠ శాల పోషకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**అగళి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన అగళి లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి ఉమేష్ కన్వీనర్ కుమారస్వామి, తదితర తెలుగుదేశం నాయకులు,పార్టీ శ్రేణులు బస్టాండ్ ఆవరణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ తెలుగు ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప నేత స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. రెండు రూపాయ లకే కిలో బియ్యాన్ని పేద ప్రజలకు పంపిణీ చేసిన మహోన్నత వ్యక్తి ఎన్. టీ రామారావు అని ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమార స్వామి, ఎంపీటీసీ నాగోజప్ప,మాజీ సర్పంచ్ రవికు మార్,సర్పంచులు రంగప్ప,లింగరాజు, ప్రచార కార్యదర్శి జయన్న,మాజీ సింగిల్ విండోఅధ్యక్షుడు శ్రీనివాస్, శివన్న, మాజీ ఎంపీపీలు రామ కృష్ణప్ప, బసవరాజు,శ్యాంభోగా నాగరాజు,శివరామరాజు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజలకు స్ఫూర్తి ప్రధాత ఎన్టీఆర్

### - మండల టిడిపి నాయకులు

### బెలుగుప్పలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** తెలుగు ప్రజలకు స్ఫూర్తి ప్రధాత, వారి సంక్షేమం కోసం అనేక సంస్కరణలు తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసిన ఘనత కేవలం తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకే దక్కిందని మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. శనివారం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని సీనియర్ టీడీపీ నాయకులు, నాయకులు, కార్యకర్తలతో కలసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ అదే స్ఫూర్తితో సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కొనసాగిస్తున్నారని, ఇంకా కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటూ పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న, మండల కన్వీనర్ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, రాధాకృష్ణ, ధనుంజయ రెడ్డి, నరేంద్ర చౌదరి, కిష్టప్ప, పూజారి శివ, శివ, దేవప్ప, ఆదిశేషు గోవింద నాయక్, తిప్పే స్వామి, శ్రీరాములు, ఎర్రి స్వామి, వన్నూరు స్వామి, మారెన్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జయన్నతో మర్యాద పూర్వక భేటీ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జయన్న ను ఇన్స్టిట్యూట్ పూర్వ విద్యార్థి ఆకాష్ మర్యాద పూర్వకంగా కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. 13 సంవత్సరాల క్రితం ఇదే ఇన్స్టిట్యూట్‌లో కంప్యూటర్ శిక్షణను పూర్తి చేసుకుని ప్రస్తుతం హైదరాబాద్‌లో ఇన్ఫోసిస్ కంపెనీలో పని చేస్తున్నాను. అపుడు మాకు ఇన్స్టిట్యూట్‌లో మీరు నేర్పిన కంప్యూటర్ స్కిల్స్, మోటివేషన్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ వలన ఈరోజు నేను ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కారణమైన సంస్థ డైరెక్టర్ జయన్నకి,సంస్థకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. అదేవిధంగా సుగుణాలలో మేటి, తన జ్ఞానాన్ని ఎప్పుడూ విద్యార్థుల వికాసం కోసం పాటు పడుతూ, ఎంతోమంది విద్యార్థులు కు ఆర్థిక సహాయం అందిస్తూ వారి హృదయాలలో శాశ్వత స్థానం పొందినారు. ఎంతో మంది నిరుద్యోగులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తూ క్రమశిక్షణను నేర్పిన శిక్షకుడివి, విచక్షణ చెప్పే దీక్షకుడివి, స్వార్థం లేని సంస్కారివి, మేధస్సును పెంచే పెన్నిధివి, ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలను పొందిన సంస్థ డైరెక్టర్ జయన్న ని ఆదర్శం గా తీసుకుని నా వరకు ఏదైనా అవసరం ఉంటే విద్యార్థులకు, సంస్థకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని పూర్వ విద్యార్థి ఆకాష్ తెలిపారు. ఎంత పై స్థాయికి ఎదిగినా చాలా సంవత్సరాలు తరువాత గుర్తు పెట్టు కొని వచ్చి కలసినందుకు సంస్థ డైరెక్టర్ జయన్న సంతోషం వ్యక్తం చేశారు.



## గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్య పరిష్కారం మన లక్ష్యం

### -అధికారుల కు ఆదేశించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి మేజర్ న్యూస్** :గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్య పరిష్కారం మన లక్ష్యం అంటూ అధికారులతో కలిసి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి శనివారం తాడిపత్రి మండలంలోని బొందల దిన్నె, వంగనూరు (కొండుపల్లి ) గ్రామాల లో పర్యటించారు. గ్రామాల అభివృద్ధి కోసం, ప్రజా సమస్య పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. పలు ప్రజల సమస్యలు తెలుసుకుని సత్వరమే పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే జేసీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వైద్య సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## గవిమఠం అభివృద్ధి పనులకు అంచనాలు



**ఉరవకొండ,మేజర్ న్యూస్** :
శ్రీ గవి మఠ సంస్థానము నందు వివిధ అభివృద్ధి పనులు గాను డి.ఇ అసిస్టెంట్ ఇంజనీర్ మహేంద్ర వారు వచ్చి శ్రీ గవిమఠం మరియు బూదగవి మఠం నందు వివిధ పనులకు ఎస్టిమేట్ వేయడము జరిగినది ఇందులో మఠం సహాయ కమిషనర్ కె రాణి, మఠం ఏజెంట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## తాడిపత్రి ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రోహిత్ కుమార్ చౌదరి



**తాడిపత్రి మేజర్ న్యూస్**: తాడిపత్రి ఏఎస్పీగా రోహిత్ కుమార్ చౌదరి శనివారం బాధ్యతలు స్వీకరించారు. లిఇటీవల ఐదుగురు ఐ.పి.ఎస్ అధికారులను ప్రభుత్వం చేసిన బదిలీలలో భాగంగా తాడిపత్రికి ఏఎస్పీగా బదిలీ అయ్యారు . ఈయన 2022 బ్యాచ్ కు చెందిన ఈయన రాష్ట్ర గ్రేహౌండ్స్ విభాగంలో అసాల్ట్ కమాండర్ గా పని చేశారులి బాధ్యతలు అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఇలాంటి విఘాతం కలగకుండా పర్యవేక్షిస్తామని తెలిపారు. అనంతరం సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్సైలు కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# తెలుగు ప్రజల ఆరాధ్య దైవం అన్న ఎన్టీఆర్.. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ





## ఎమ్మెల్యే శ్రావణి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**శింగనమల,మేజర్ న్యూస్** : తెలుగు ప్రజలకు స్ఫూర్తిదాత బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి,సంక్షేమం కోసం అనేక సంస్కరణలు తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి నటసార్వభౌముడు ప్రజల ఆరాధ్య దైవం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కొనియాడారు. రామాలయం సమీపంలో టిడిపి పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది.ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని శింగనమల నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఎర్పాటు చేశారు.రక్తదాన శిబిరంనకు భారీ స్పందన వచ్చింది.అనంతరం టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలర్పించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే శ్రావణి మాట్లాడుతూ అన్న ఎన్టీయార్ స్ఫూర్తితో సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.గత ఐదేళ్లలో జరగని అభివృద్ది 5నెలలో చేసి చూపించామని తెలియజేశారు.టిడిపి సీనియర్ నాయకులను ఎమ్మెల్యే శ్రావణిశ్రీ ఘనంగా సన్మానించడం జరిగింది.ఈకార్యక్రమంలో అన్న ఎన్టీయార్ అభిమానులు,టిడిపి,కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వైకుంఠ ద్వారంలో శ్రీవారిని దర్శించుకున్న మాజీ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి

**తాడిపత్రి మేజర్ న్యూస్** : తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైకుంఠం ద్వారం నుంచి శ్రీవారిని చింత వెంకటరమణ దేవస్థానం మాజీ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా టిటిడి పాలకమండలం వారు పది రోజులు సమయాన్ని ఇచ్చిన సందర్భంగా ఆ వెంకన్నకు ఇష్టమైన రోజు శనివారం పురస్కరించుకొని కుటుంబ సమేతంగా అఖిలాండకోటి బ్రహ్మాండ నాయక శ్రీ ఏడుకొండల వెంకటరమణ స్వామివారిని దర్శించుకుని వేద పండితులతో ఆశీర్వాదాలు తీసుకొని శ్రీ దివ్య లడ్డును,అన్నప్రసాదాన్ని స్వీకరించినట్లు ఆయన తెలిపారు



## తెలుగువారి ఆత్మగౌరవం స్వర్గీయ నందమూరి తారక రామారావు

### -ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి మేజర్ న్యూస్** :తెలుగువారి ఆత్మగౌరవం స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని సందర్భంగా పట్టణంలోని కొత్త కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి శనివారం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం, అభిమానం నందమూరి తారక రామారావు అని అన్నారు. రాజకీయ ప్రయాణం, పరిపాలన ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.